# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శనివారం 22, జులై 2023 16 పేజీలు

## అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలి**

**జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**




కరీంనగర్ ప్రభాతవార్త: జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. శుక్రవారం భారీ వర్షాలపై ఆర్డీఓలు, తహాసిల్దార్లు, మున్సిపల్ కమీషనర్‌లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపినందున అధికారులంతా అప్రమత్తతో, అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు.

9లో...



2లో..

ధరణి

## అమ్మ ధరణి నీకు దండం

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: చినుకు పడింది.. గ్రామాలలో ఓడ్లు.. గెట్లు.. పంచాయితీలు మళ్లీ మొదలయ్యాయి. పట్టాదారు పాస్‌బుక్‌పై ఒకరి పేరు.. భూమి మొఖాపై మరొకరు.. భూమి నా పేరుపై ఉంది. నేను దున్నుకుంటా అని కొందరు... లేదు.. మా తాతల, తండ్రుల నుండి ఈ భూమి మాదే అంటూ గ్రామాలలో గత 15రోజులుగా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో భూ తగదాలతో.. పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీలు జరుపుకుంటూ, చివరికి పోలీస్ స్టేషన్ల మెట్లు ఎక్కుతున్నారు.

**గ్రామాలలో పెరుగుతున్న భూ పంచాయితీలు**

**ధరణి వెబ్‌సైట్‌లో మార్పులు తేవాలి.. రైతుల డిమాండ్**

## ఉధృతంగా ఉప్పొంగుతున్న గోదావరి



2లో..

మంథని – ప్రభాతవార్త: గత సంవత్సరం గోదావరి వరదల్లో తీవ్రంగా నష్టపోయిన మంథని ప్రాంత ప్రజలు ఆ సంఘటన నుండి తేరుకోక ముందే మళ్లీ భారీ వర్షాలు ఉప్పొంగుతున్న గోదావరి నది, పొంగిపొర్లు తున్న బొక్కవాగు అధికారులు, ప్రజాప్రతినిధుల హెచ్చరికలతో పరివాహక ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

**అధికారుల హెచ్చరికలతో భయాందోళనలో ముంపు గ్రామాల ప్రజలు**

### తుఫాను దృష్టిలో పెట్టుకొని ప్రజలందరూ

## అప్రమత్తంగా ఉండాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : గత రెండు రోజులుగా ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాల వలన, రాబోవు 3 రోజుల్లో వచ్చే తుఫాను దృష్టిలో పెట్టుకొని జగిత్యాల జిల్లాలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండే విధంగా ఎటువంటి ప్రాణనష్టం ఆస్తి నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముంపు ప్రాంత ప్రజలను ఎగువ ప్రాంతాలకు తరలించడం,గుర్తించిన పునరావస కేంద్రాలకు తరలించడం చేయాలి. రోడ్లపై నీరు చేరిన ప్రాంతాల్లో, బ్రిడ్జీలు, చాప్టలు, చెక్‌డ్యాంలు, వాగులు, వంకలు మొదలైన వాటిపై నీటి ఓవర్‌ఫ్లో ప్రాంతాల యందు, రవాణా సౌకర్యాలు నిలిపివేయాలి.



2లో...

### సైబర్ నేరాలపై వెంటనే

## కేసులు నమోదు చేయాలి

9లో..

**కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు**

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త: సైబర్ నేరాలు జరిగిన వెంటనే కేసులను నమోదు చేయాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు కమీషనరేట్‌లోని పోలీస్ అధికారులను ఆదేశించారు. వెంటనే కేసులు నమోదు చేయడం ద్వారా సైబర్ నేరాల ద్వారా తస్కరించబడిన డబ్బుల లావాదేవీలను నిలుపుదల చేసి బాధితులకు అందజేసే అవకాశం ఉంటుందని చెప్పారు.



# అమ్మ ధరణి నీకు దండం

మొదటి పేజీ తరువాయి..

అమ్మ ధరణి.. నీకు దండం.. వెబ్‌సైట్‌లో మార్పులు తేవాలి.. లేకపోతే గ్రామాలలో గజం భూమికి.. గుంట భూమికి, ఎకరం భూమికి కొట్టుకునచ్చి ప్రాణాలు పోయే పరిస్థితులు దాపరించాయని గ్రామాలలో రైతులు మొరపెట్టుకుంటున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే తెలంగాణ ప్రాంతాన్ని 1932వ సంవత్సరం ప్రాంతంలో రజాకార్ల పరిపాలన కొనసాగుతున్న తరుణంలో అప్పటి నిజాం ప్రభువు తన రాజ్య పరిధిలోని భూములను నిశితంగా, క్షేత్రస్థాయి పరిధిలో సర్వేలు చేయించి, మ్యాపులు రూపొందించి, భూములకు సర్వే నెంబర్లు కేటాయింపులు చేసారు. ఆనాటి నుండి భూ పరిపాలన నిజాం పాలకులు రూపొందించిన "సేత్‌వార్" సర్వే రికార్డు ఆధారంగా, అది లేనిపక్షంలో మధర్ రికార్డులను ఆధారం చేసుకుని టిఫెన్ అధారంగా కాస్రా పహాణీ రూపొందించి, భూముల బదలాయింపులు జరుగుతున్నాయి. 1954-56 నుండి ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో భూముల ప్రక్షాళన రికార్డులు రూపొందించారు. ఆనాటి నుండి పాత సేత్‌వార్, కాస్రా పహణీల ఆధారంగా భూములు అమ్మకాలు, కొనుగోళ్లు హక్కుదారులు కాగితాలపై నిలిచిపోతున్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రెండోవ సారి ముఖ్యమంత్రి అయిన తర్వాత " భూ భారతి " పేరుతో రిసర్వే ప్రారంభించిన కొద్ది కాలానికి ఆయన మృతి చెందడంతో భూమి భారతి మరుగున పడిపోయింది.

**భూముల ప్రక్షాళన కోసం.. ధరణిని తెచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం**

నాటి రజాకార్ల పాలన రూపొందించిన సేత్‌వార్, కాస్రా, పహణీల ఆధారంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి అని శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వెబ్‌సైట్‌ను అక్టోబర్ 29, 2021న రైతాంగం భూ సమస్యల పరిష్కారం కోసం రూపొందించిన ఈ ధరణిని గ్రామస్థాయిలోని క్షేత్ర పరిధిలో ప్రజల భూ సర్వేను నిర్వహించి రికార్డులు రూపొందిస్తే సమస్యలు వచ్చేవి కావని, నాటి సేత్‌వార్, కాస్రా పహణీల ఆధారంగా ధరణి వైబ్‌సైట్ రూపొందించడంతో ఒకసర్వే నెంబర్‌లో 20ఎకరాల భూమి ఉన్న చోట, ఇద్దరు పేర్లు ఆనాడు ఉంటే, ఈనాడు అదే 20 ఎకరాల భూమి ఉన్నచోట పదిమంది పేర్లు ఉంటున్నాయి. ధరణిలో అమ్మినవారి పేర్లు తొలగించి, కొన్నవారి పేర్లు ఉండవల్సిందిపోయి, అమ్మినవారి పేర్లు, కొన్నవారి పేర్లు ఇరువురివి ఉండడంతో ఈ భూమి మా తాతల నాటిది.. మా తండ్రుల నాటిది.. ఇది మాదే అంటూ గ్రామాలలో 3-4 సంవత్సరాలుగా రైతులు తన్నుకుచస్తున్నారు. ధరణిలో ఇంకా అనేక లోపాలు ఉన్నాయంటూ రాజకీయ పార్టీల నాయకులు గగ్గోలు పెడుతున్నాయి. వారి రోదనలు రాజకీయ ప్రతిష్ట కావచ్చు..? గ్రామాలలో భూమి క్షేత్రస్థాయి వద్ద రైతులు అనేక అవకతవకలతో గ్రామాలలో గొడవలకు దిగుతూ, ఒకరిపై ఒకరు దూషనలు చేసుకుంటూ గ్రామాలలోని పెద్దమనుషులను ఆశ్రయిస్తూ, చివరకు పోలీస్ స్టేషన్లు, తహసీల్దార్ కార్యాలయాలు, ఆర్డీవో కార్యాలయం, చిట్ట చివరకు జిల్లా కేంద్రంలో ఉన్న కలెక్టర్‌ను ఆశ్రయించి దరఖాస్తులు పెట్టుకుంటున్నారు.

**ధరణి తెచ్చిన మార్పులు ఇవే...?** ఒకప్పుడు తహసీల్దార్ కార్యాలయం ముందు ఉండే జనం, ఇప్పుడు భూ పరిపాలన కమీషనర్ కార్యాలయం ముందు ఉంటున్నారు. కాగితాలపై ఉన్న భూ రికార్డులు, కంప్యూటర్‌కు ఎక్కాయి. కాగితాలల్లో ఉన్నప్పుడు తప్పుల సవరణ, గ్రామ, మండల స్థాయిలో జరిగేది. ధరణి వచ్చాక ఆ సవరణ జిల్లా, రాష్ట్ర స్థాయికి చేరింది. గతంలో ఇంతకు ముందు రెవెన్యూ రికార్డులలో ఎవరు భూమి వివరాలైన అందరు చూసేవారు, ధరణి వెబ్‌సైట్ వచ్చాక ఆ భూమిని భూ యజమానికి తప్ప ఎవరికి కనిపించకుండా పోయింది. గ్రామ, మండలస్థాయి పరిధిలోని భూ రికార్డుల నిర్వహణ, భూ పరిపాలన ప్రైవేటీకరణ చేసారు. భూమి రికార్డులు




ప్రభుత్వం దగ్గర, పట్టాదారు దగ్గర మాత్రమే ఉండేవి. ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులు, కంపెనీల చేతుల్లోకి వెళ్లిపోయాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ రోజుల్లో భూమి రికార్డుల్లో ఏ మార్పు చేయాలన్న రెవెన్యూ అధికారులు నోటీసులు, విచారణ చేసి ఉత్తర్వులు తప్పనిసరి. ఇలా చేయకుండా రికార్డుల్లో ఏం చేసిన ఆ మార్పు చెల్లేది కాదు. ఇప్పుడు ఏ ఉత్తర్వులు లేకుండానే ధరణిలో మార్పులు జరుగుతున్నాయి. హైకోర్టు చెప్పిన కూడా ఉత్తర్వులు ఇవ్వకుండానే మార్పులు చేస్తున్నారు. ఒకప్పుడు వారాలు, నెలలు పట్టే రిజిస్ట్రేషన్లు, మ్యూటేషన్లు ఇప్పుడు గంటల్లో అవుతున్నాయి. ఒకచోట రిజిస్ట్రేషన్, మరో చోట మ్యూటేషన్ జరిగేది. ఇప్పుడు రెండు ఒకే చోట జరుగుతున్నాయి. ఆనాటి సంతకం పోయి, నేడు వేలిముద్ర వచ్చింది. ఇంక్ పోయి.. క్లిక్ వచ్చింది. కాగితం పోయి.. కంప్యూటర్ వచ్చింది. రెవెన్యూ ఆఫీసర్ పోయి.. కంప్యూటర్ ఆపరేటర్ వచ్చిండు. మాయమైపోతుందన్న అవినీతి, పదింతలు పెరిగిందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పుడు గ్రామాలలో రెవెన్యూ అధికారులు లేరు. తహసీల్దార్ కార్యాలయం రిజిస్ట్రేషన్ ఆఫీస్‌గా మారిపోయింది. ఆర్డీవోకు అధికారాలు లేకుండా పోయాయి. వీఆర్వో నుంచి జాయింట్ కలెక్టర్ వరకు ఉన్న రెవెన్యూ అధికారాలు, నిర్వహించవల్సిన బాధ్యతలు ఇప్పుడు కలెక్టర్‌ల చేతిలో... రాష్ట్ర భూ పరిపాలన అధికారి ఇప్పుడు కలెక్టర్ అవతరం ఎత్తాడు. మొత్తంగా భూ పరిపాలన శాఖ మాయమైపోయి, అధికారాలు కేంద్రీకృతమైపోయాయని గ్రామాలలో మేధావి వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

**30వేల భూసవరణ దరఖాస్తులు పెండింగ్..** ధరణిలో తమ తాతల, తండ్రుల నాటి భూములను ఇప్పుడు ఉన్న వారసులు, దానిపై వారి హక్కులు పొందాలంటే ధరణి వెబ్ సైట్‌లో "చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్" కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవాలి. వారు అనుమతి ఇచ్చిన తదుపరి నేరుగా రైతులు హైద్రాబాద్‌లోని భూ పరిపాలన కమీషనర్ ప్రధాన కార్యాలయానికి ఆధారాలతో అక్కడ హాజరై తమ గోడు వెల్లబోసుకోవాలి. ఆధారాలు సమర్పించాలి. అలా వెల్లబోసుకోవడానికి ఆరు మాసాలపైగానే సమయం పడుతున్నదని వేలది రూపాయల ఖర్చులు అవుతున్నాయని బాధితులు లబోదిబోమంటున్నారు. తెలంగాణ సర్కార్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో జరుగుతున్న భూ ప్రక్షాళన (సమగ్ర సర్వేలు) నిర్వహిస్తున్నారు. ఆ మాదిరిగానే ఇక్కడి రైతులకు బాసటగా నిలబడి సమగ్ర భూ సర్వే, క్షేత్రస్థాయిలో నిర్వహించి రైతుల భూ తగదాలు పరిష్కరించాలని ధరణి వెబ్‌సైట్‌లో తక్షణమే మండలస్థాయి రెవెన్యూ అధికారులకు తప్పులను సరిదిద్దే అవకాశ, అధికారాలను ప్రభుత్వం కల్పించి హైద్రాబాద్ భూ పరిపాలన కార్యాలయం చుట్టూ తిరగకుండా రైతులను ఆదుకోవాలని, అక్కడ ఇప్పటికే 30వేల పైచిలుకు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తుంది.

# ఉధృతంగా ఉప్పొంగుతున్న గోదావరి

మొదటి పేజీ తరువాయి..



గత సంవత్సరం జూలై 12న భారీవర్షాలతో గోదావరినది బ్యాక్ వాటర మూలంగా మంథని మండలంలోని గోదావరి పరివాహక గ్రామాలైన దుబ్బపల్లి, సిరిపురం, ఖాన్‌సాయపేట, మంథనితో పాటు బొక్కలవాగు ప్రభావంతో ఎక్లాస్‌పూర్, మంథని పట్టణంలోని ప్రజలు వరదల్లో చిక్కుకుని తీవ్రంగా నష్టపోయారు. ప్రస్తుతం అదే రీతిలో భారీ వర్షాలతో పాటు గోదావరి నదిపై ఉన్న శ్రీపాద ఎల్లంపెల్లి, కడెం ప్రాజెక్టు, పార్వతీబ్యారేజీ గేట్లు ఎత్తి దిగువకు దాదాపు 3లక్షల క్యూసెక్కుల నీటిని శుక్రవారం దిగువకు విడుదల చేయటంతో పాటు మరో వక్క భారీ వర్షాలు కురుసు్తండటంతో పరివాహక గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇదిలా ఉండగా జిల్లా కలెక్టర్‌తో పాటు పోలీసు ఉన్నతాధికారులు మంథని ప్రాంతానికి వచ్చి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు చెప్పటంతో ముంపు ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం మంథని మండలం పార్వతీబ్యారేజీ నుండి 2.75లక్షల క్యూసెక్కుల నీటిని కిందకు విడుదల చేశారు. గోదావరినది ఎగువన భారీ వర్షాలు కురిసి వరదనీరు ప్రాజెక్టులోకి చేరితే దిగువకు 5లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తామని ప్రాజెక్టు అధికారులు చెప్పటంతో ముంపు గ్రామాల ప్రజలు భయపడిపోతున్నారు. ఒక వక్క వర్షాలు కురుస్తుండటంతో పాటు గోదావరి వరద పెరుగటంతో గ్రామాలు నీరు వస్తుందని లోతట్టు ప్రాంతాల వారిని అధికారులు ఖాళీ చేయిస్తున్నారు. అదేవిధంగా ముంపు ప్రాంతా వారు తమ వస్తువులను జాగ్రత్త చేసుకుంటున్నారు. గతంలో జరిగిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకుని జాగ్రత్త పడుతున్నారు. ఏది ఏమైన మరో 24గంటలు భారీవర్షాలు పడితే గతంలోలాగానే బ్యాక్‌వాటర్‌తో ముంపుకు గురైయ్యే ప్రమాదం ఉందని ప్రజలు క్షణ క్షణం బయాందోళనకు గురవుతున్నారు.

## తుఫాను దృష్టిలో పెట్టుకొని

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి..

రాకపోకలు నియంత్రణకు పటిష్టమైన బారికేడింగ్, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జాలర్లు చేపల వేటకు వెళ్లకుండా చేయాలని, పశువులను ఆరుబయట మేతకు వదలకుండా ఇంటి వద్దనే ఉంచాలని, ప్రజలందరూ ఇంటి నుండి బయటకు రావద్దని, కాచి వడబోసిన నీరు తాగాలని, దీనిపై జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో మైక్ అనౌన్స్మెంట్ ద్వారా, టామ్‌టామ్ ద్వారా ప్రజలందరికీ తెలియజేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు ముఖ్యంగా ఈ వర్షాల దృష్ట్యా ఎటువంటి పారిశుధ్య లోపాలు లేకుండా బ్లీచింగ్ చల్లించడం ఎప్పటికప్పుడు చెత్తను ట్రాక్టర్ ద్వారా తరలించడం, లోతట్టు ప్రాంతాల్లో మట్టితో నింపడం ఎక్కడా కూడా నీరు నిలవకుండా చేయాలని ఆదేశించారు. అదే విధంగా మండల పంచాయతీ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, డివిజన్ పంచాయతీ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తమ తమ హెడ్ క్వార్టర్స్ తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని, మండల తాహశీల్దార్ వారితో, మండల ఎస్సైతో సమన్వయం చేసుకోవాలని, మండల స్థాయిలో ఒక కంట్రోల్ సెల్ ఏర్పాటు చేసుకోవాలని, మండలాల వారీగా ఎప్పటికప్పుడు తగిన సమాచారం జిల్లా యంత్రాంగానికి జిల్లా కలెక్టరేట్ జగిత్యాల టోల్‌ఫ్రీ నెంబర్ 08724-222557 కి విధిగా అందించాలని, ప్రజలకు ఈ టోల్‌ఫ్రీ నెంబర్ గురించి మీమీ వాట్సాప్ గ్రూపుల ద్వారా తెలియజేయాలని ఆదేశించారు.



# ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్

ప్రభాతవార్త- హన్మకొండ:

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలిపారు. శుక్రవారం బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషాతో కలిసి హనుమకొండ పరిధిలోని వడ్డెపెల్లిలోని ఔట్‌ఫ్లో ఏరియా, రెసిడెన్సి స్కూల్(సమ్మయ్యనగర్) సమీపంలో గల బ్రిడ్జ్ వద్ద ప్రవాహ తీవ్రతను రాజాజీనగర్ వద్ద నీటి ప్రవాహాన్ని నయీమ్‌నగర్ నాలాను, కొత్తూరు సమీపంలో గల బ్రిడ్జి, కాకాజీ కాలనీ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ హన్మకొండ జిల్లా భారీ వర్షాల నేపథ్యంలో నగరాన్ని రెడ్ అలర్ట్ ప్రకటించడం జరిగిందని, ప్రస్తుతం ఆరెంజ్ అలర్ట్‌లోకి రావడం జరిగిందని స్మార్ట్ సిటీలో భాగంగా కొనసాగుతున్న స్ట్రోం వాటర్ డ్రైన్‌లు నిర్మించడం జరిగిందని, రెండు నెలలను అలెర్ట్‌గా ఉండాల్సిన అవదం ఉందని, ప్యాచ్ వర్క్‌లతో పాటు అవసరమున్న పనులను కొనసాగుతున్న పనులను పరిశీలించుటకు ఈ వర్షాకాల సీజన్‌లో ఉన్నతాధికారులు సిబ్బందితో కలిసి ఇట్టి పనులు పూర్తి చేసి మాన్ సూన్ సీజన్‌లో సమయం ప్రకారం రక్షణ చర్యలు చేపట్టడం, విస్తృతంగా వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది, డిఆర్ఎఫ్‌టీమ్‌లను అందుబాటులో ఉంచడం జరిగిందని, 2020 ఫ్లడ్స్ కమిటీ ప్లాన్ ప్రకారం స్మార్ట్ సిటీ, ఇతర పథకాల క్రింద నగరంలో పలు పనులు చేపట్టడం జరిగిందని, వేసవి కాలం నుండే ముందస్తు చర్యల్లో భాగంగా డీసిల్టింగ్, ప్యాచ్ వర్క్ పనులు మే నెలలోపు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్, రవీందర్‌యాదవ్, సీఎంహెచ్‌వో డా.రాజేష్, సిటి ప్లానర్ వెంకన్న, బయాలజిస్ట్ మాధశరెడ్డి, డిఎఫ్‌వో శంకర్‌లింగం, డిసిపి ప్రకాష్‌రెడ్డి, ఈఈ రాజయ్య, సంజయ్, కుమార్, డిఈలు రవికుమార్, సంతోష్‌తో పాటు ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దళితుల ఐక్యతను దెబ్బ తీసే ప్రయత్నాలు మానుకోవాలి

పాలకుర్తి, ప్రభాతవార్త.



దళితుల ఐక్యతను దెబ్బ తీసే ప్రయత్నాలు మానుకోవాలని పలువురు దళిత నాయకులు కేశోరాం సిమెంట్ కర్మాగారం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డికి సూచించారు. బసంతనగర్ ప్రెస్‌భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి, కేశోరాం సిమెంట్స్ సీనియర్ కార్మికుడు ముల్కాల కొంరయ్య మాట్లాడుతూ బయ్యపు మనోహర్ రెడ్డి దళితులను చిన్న చూపు చూస్తూ వారి మధ్య విబేధాలు సృష్టిస్తున్నాడని అన్నారు. ఇటీవల ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌పై చేసిన ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదని ఆయన పేర్కొన్నారు. తన యూనియన్‌లో ప్రధాన కార్యదర్శిగా పని చేసిన రాజమౌళిపై కక్ష కట్టి దళితుడనే భావంతో దూరం పెట్టారని కొంరయ్య ఆరోపించారు. మరి ఆరోజు రాజమౌళి పట్ల చూపిన వివక్షతను ప్రశ్నించని రాణాపూర్‌కు చెందిన శ్రీకాంత్, తిరుపతిలు ఇప్పుడు స్పందించడం ఏమిటని ముల్కాల కొంరయ్య ప్రశ్నించారు. మనోహర్ రెడ్డి కౌశిక హరి యూనియన్ అధ్యక్షునిగా ఉన్న హయాంలో బూడిద కాంట్రాక్టులు, ఇతర కాంట్రాక్టులు చేసింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. గ్రూప్ రాజకీయాలు చేస్తూ దళితుల్లో విబేధాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించచారు. కేశోరాం వర్కర్స్ క్లబ్‌కు గత 20, 30 ఏళ్ల నుంచి ఎన్నికలు జరుగుతున్నాయని, ఆ ఎన్నికలకు స్వస్తి పలికి కొత్త సాంప్రదాయానికి తెర లేపాడని ముల్కాల కొంరయ్య అన్నారు. నిజంగా తనకు దళితుల పట్ల ప్రేమ ఉంటే మీ యూనియన్‌లో ఉన్న దళిత బిడ్డ పోతుల ప్రసాద్‌ను యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించాలని ముల్కాల కొంరయ్య డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని, ఎమ్మెల్యే టికెట్ కావాలనుకుంటే మంథనిలో రాజకీయం చేయాలని కొంరయ్య సూచించారు. ఇదే సమావేశంలో ప్రసంగించిన పాలకుర్తి సర్పంచ్ దుర్గం జగన్ మాట్లాడుతూ మనోహర్ రెడ్డి కోరుకంటి చందర్‌ను విమర్శించడం అర్ధరహితమని అన్నారు. తన కేశోరాం ఎన్నికల సందర్భంగా కోరుకంటి చందర్ ఫొటో లేకుండా మనోహర్ రెడ్డి ప్రచారం చేశాడా అని ఆయన ప్రశ్నించారు. చందర్ ఆదేశాల మేరకు మేమంతా మీ గెలుపు కోసం ప్రయత్నించామని, కానీ అవన్ని మరిచిపోయి చందర్‌ను తిట్టడం, లేని పోని ఆరోపణలు చేయడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నామని జగన్ అన్నారు. ఏనాడూ మండలంలో అభివృద్ధి పనుల కోసం నిధులు తీసుకు రాని జడ్పీటీసి సంధ్య ఇప్పుడు ఎమ్మెల్యే టికెట్‌ను ఆకాంక్షించడం ఎంత వరకు సమంజసమని జగన్ అన్నారు. మండలంలో రెండు పర్యాయాలు జడ్పీటిసిగా గెలిచినప్పటికీ గ్రామాల్లో తట్టెడు మట్టిపోయని సంధ్యారాణి, ఈ ప్యాకేజీల కోసం చందర్‌ను విమర్శించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇది ఆశీర్వాద యాత్ర కాదని, ప్యాకేజీ యాత్రని జగన్ ఆరోపించారు. ఈ సమావేశంలో దళిత నాయకులు నెరువట్ల తిరుపతి, బడుగు మహేందర్, కాంపల్లి రాజలింగు, హరీష్ తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు



### భర్తతో గొడవపడి భార్య ఆత్మహత్య

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలో కొప్పుల ఈశ్వరి (45) అనే వివాహిత భర్త తిట్టినాడని మనస్తాపం చెంది గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు జమ్మికుంట పట్టణ సిఐ బి. రమేష్ తెలిపారు. వివరాలలోకి వెళితే... ములుగు జిల్లా మంగపేటకు చెందిన కొప్పుల ఈశ్వర్ సాంబయ్య దంపతులు బ్రతుకుదెరువు కోరకు మండలంలోని వావిలాల గ్రామానికి సుమారు మూడు సంవత్సరాల క్రితం వచ్చి కొంత వ్యవసాయ భూమిని తీసుకుని జీవనోపాధి పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు. భర్త తాగుడికి బానిసై భార్య ఈశ్వరి కొన్ని డబ్బులను ఇంట్లో దాచుకోగా ఆమె తెలియకుండా భర్త సాంబయ్య ఆ డబ్బులను తీసుకుని వెళ్ళి మధ్యం తాగాడని డబ్బులు ఎందుకు తీసుకున్నావని ఇరువురు మధ్య గొడవ కాగా మనస్థాపానికి గురైనా ఈశ్వరి క్షణికావేశంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకోగా గురువారం మధ్యాహ్నం జమ్మికుంటలోని ప్రభుత్వ హస్పటల్ తీసుకువచ్చి వైద్యం అందిస్తుండగా ఇదే రోజు సాయంత్రం ఏడు గంటలకు మృతి చెందిందని ప్రభుత్వ హస్పటల్ డాక్టర్లు తెలిపినట్లు వారు తెలిపారు. మృతురాలి భర్త సాంబయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



### చోరిలకు పాల్పడిన ముగ్గురు నిందితులు ఆరెస్ట్

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని ఐత్‌పల్లి గ్రామంలో చోరిలకు పాల్పడిన నందగిరి గ్రామానికి చెందిన యండి షభీర్, గర్వంద వేణు, సామవేని వెంకటేష్ ముగ్గురు నిందితులు ఆరెస్ట్ చేసి రిమాండుకు పంపినట్లు మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్, పెగడపల్లి ఎస్ఐ సతీష్ తెలిపారు. శుక్రవారం పెగడపల్లిలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 20న ఎస్ఐ సతీష్ ఐత్‌పల్లి గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ముగ్గురు అనుమానస్పద వ్యక్తులు కనిపించారని వారిని విచారించగా వారి చేతిలో ఉన్న సంచులు వెతికగా ఆరు హార్వెస్టరు చైన్‌లు దొరికాయని సుమారు రూ.1లక్ష 20 వేయిల విలువ గలవని తెలిపారు. ఇవి ఎక్కడి నుండి తెచ్చారని విచారించగా ఐత్‌పల్లిలో చోరి చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. చోరిలకు పాల్పడిన వ్యక్తుల నుండి ఆరు చైన్‌లు స్వాధినం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసూను త్వరితగతిన చేదించిన సిఐ కోటేశ్వర్, ఎస్ఐ సి.హెచ్ సతీష్, ఎఎస్ఐ సత్తయ్య, పోలీస్ సిబ్బంది బి.సంపత్, జి.వెంకటేష్, ఎ.ఎల్లయ్య లను జిల్లా ఎస్పీ భాస్కర్, డిఎస్పీ వెంకటస్వామి అభినందించారు.

### వృద్దులను వేధిస్తే చట్టపర చర్యలు జగిత్యాల ఆర్డీవో కె.నర్సింహమూర్తి

జగిత్యాల,ప్రభాతవార్త :

వయోవృద్దులను వేధిస్తే,నిరాదరణకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో కె.నర్సింహమూర్తి అన్నారు.శుక్రవారం జగిత్యాల ఆర్డీవో చాంభర్‌లో నూతనంగా ఆర్డీవోగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా,డివిజన్,మండలాల ప్రతినిధులు ఆర్డీవోకు శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛంతో స్వాగతించారు. సీనియర్ సిటిజన్స్ పిలుపు పుస్తకాలను బహుకరించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వయోధికుల సంరక్షణ చట్టం సెక్షన్ 24 ప్రకారం వృద్ధ తల్లిదండ్రులను వేధింపులకు,నిరాదరణకు గురిచేస్తేవారికి మూడు నుంచి 6 మాసాల వరకు జైలు శిక్ష విధించే వీలుందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, సలహాదారు,మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్,కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యాక్షులు పిసి హన్మంత్‌రెడ్డి, బొల్లం విజయ్,ఎండి యాకూబ్,పట్టణ అధ్యక్షుడు పి.సతీష్‌రాజ్,కార్యదర్శి మానాల కిషన్,యుసూఫ్,యాకోబ్,ఎక్బాల్,వి.ప్రకాష్,జిల్లా డివిజన్,మండలాల సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వారం దాటిన వీడని మర్డర్ మిస్టరీ

### వ్యవసాయ పనులకు వెళ్లేందుకు జంకుతున్న మహిళలు

ఇబ్రహీంపట్నం,ప్రభాతవార్త :

వారం దాటిన మర్డర్ మిస్టరీ వీడక పోవడంత ఒంటరిగా వ్యవసాయ పనులకు వెళ్లేందుకు మహిళలు జంకుతున్నారు.ఈనెల 15న మండలంలోని గోదూర్ గ్రామ శివారులో సబ్ స్టేషన్ పక్కన,ప్రధాన రహదారిని ఆనుకొని ఓ మహిళను గుర్తు తెలియని దుండగులు హత్య చేసి మృతురాలి మెడలో నుంచి బంగారం,పుస్తెలతాడు,చెవి కమ్మలను దోచుకెళ్లిన సంఘటన మండలంలో చోటు చేసుకున్న విషయం విధితమే.విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో ప్రతి నిమిషానికి మూడు నుంచి నాలుగు వాహనాలు వెళ్లే రహదారి పక్కనే ఓ మహిళను బండరాయితో తలపై మోదీ హత్య చేసి బంగారం దోచుకెళ్లిన సంఘటనతో మండలంలో చర్చనీయాంశంగా మారింది.దీంతో మండలంలో వ్యవసాయ పనులకు మహిళలు ఒంటరిగా వెళ్లాలంటే భయాందోళనకు లోనవుతున్నారు.మహిళ హత్య జరిగింది.వారం రోజులు గడిచిన పోలీసులు కేసులో ఇంత వరకు ఎలాంటి పురోగతి సాధించకపోవడంతో అసలు ఏం జరిగిందనేది ఇంకా మిస్టరీగానే ఉంది.గోదురు గ్రామంలో సిసి కెమెరాలు పరిశీలిస్తే అసలు ఏం జరిగిందనేది తెలుస్తుందని చర్చ జోరుగా సాగుతోంది.కానీ సిసి కెమెరాలు పరిశీలించిన పోలీసులకు ఎలాంటి ఆధారాలు దొరకపోవడం గమనార్హం. సబ్‌స్టేషన్‌లో,ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న కోళ్ల ఫారాల్లో సిసి కెమెరాలు ఉన్నప్పటికీ రహదారికి అనుసంధానం లేకపోవడంతో పోలీసులు ఈ కేసులో ఎలాంటి పురోగతి సాధించలేదు.హత్య జరిగి వారం గడిచిన కేసులో నిధులు ఎవరు తెలుసుకోవడంలో పోలీసులు విఫలమయ్యారు. మండలంలోని మహిళలు వ్యవసాయ పనులకు తోడు లేకుండా వెళ్లాలంటే జంకుతున్నారు.మహిళను హత్య చేసింది దొంగతనం కోసమా లేక తెలిపిన వ్యక్తా లేక మరే ఇతర కారణాల చేత హత్య చేశారా అనేది తెలియాల్సి ఉంది.ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించి కేసును ఓ కొలిక్కి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

## బాలికపై వీధికుక్క దాడి వీపు, కాళ్లపై గాయాలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని వేములవాడ రోడ్డు ప్రాంతంలో పట్టణానికి చెందిన గొల్లపల్లి దక్ష అనే బాలికపై వీధి కుక్క దాడి చేసింది. దక్ష తన తండ్రితో కూరగాయలు కొనడానికి వెళ్లగా అక్కడే ఉన్న కుక్క ఒక్కసారిగా బాలికపై దాడి చేయగా, ఈ దాడిలో బాలికకు వీపు ప్రాంతంలో తీవ్రంగా, కాలు ప్రాంతంలో స్వల్ప గాయాలయ్యాయి. గాయాలైన బాలికను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## 23న జరిగే బ్రాహ్మణ శంకారావం సభను విజయవంతం చేయాలి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



ఈనెల 23న హుజురాబాద్‌లో జరిగే బ్రాహ్మణ శంకరావం సభను విజయవంతం చేయాలని రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వేటూరి ఆంజనేయ చారి అన్నారు.జగిత్యాల జిల్లా దూపదీప నైవేద్యం సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వేటూరి ఆంజనేయ చారీ,జిల్లా అధ్యక్షులు నాగరాజ్ మహేంద్రచారి ఆధ్వర్యంలో కార్యదర్శి అల్వాల ఆత్మారాం ఫణీంద్ర శర్మ శ్యామ్ శర్మ దూపదీప నైవేద్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బ్రాహ్మణ శంఖారావం పోస్టర్ విడుదల చేశారు.ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా బ్రాహ్మణులు ధూపదీప నైవేద్య అర్చకులు అందరు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సమస్యలను ప్రభుత్వానికి విన్నవవించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గోవర్ధన్ యజిత్ ఆచార్య,మల్యాల మండల అధ్యక్షులు సముద్రాల విజయ్‌కుమార్,ఆచార్య,మండల అధ్యక్షులు,అర్చకులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ దివాకర్‌ను కలిసిన బిసి సంక్షేమ సంఘం నాయకులు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్ నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శాలు వాతో సన్మానించిన జగి త్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు.ఈ సందర్భంగా సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ ఉన్నతాధికారులకు స్వాగతం పలుకుతూ సన్మానించుకోవడం జరుగుతుందని,ఈ విధంగా అధికారులతో సంఘ నాయకులకు మద్య పరస్పర సహకారం లభిస్తుందని ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల గంగాధర్,సంయుక్త కార్యనిర్వాహక కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య,నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్,తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలు ఆలస్యమైతే పదోన్నతులైన కల్పించాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

న్యాయపరమైన అంశాలతో బదిలీలు ఆలస్యమైతే వెంటనే పదోన్నతుల



షెడ్యూల్ విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటకం రమేష్ అన్నారు. శుక్రవారం జిల్లా టీఆర్‌టీఎఫ్ అధ్యక్షులు బోయన్నగారి నారాయణ అధ్యక్షతన గంబీరావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల నగారకు ముందే పదోన్నతులన్నా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సర్వీస్ కాలంలో ఒక్క పదోన్నతి కూడా పొందకుండా ఉపాధ్యాయులు పదవి విరమణ పొందుతున్న సందర్భం ఒక పాఠశాల విద్యాశాఖలోనే ఉందన్నారు. వెంటనే పదోన్నతుల షెడ్యూలు ప్రకటించకపోతే తిరిగి మళ్లీ ఎన్నికల షెడ్యూల్‌తో మళ్లీ సంవత్సరం వెనుకకు వెళ్లే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వం పదోన్నతులపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. అదేవిధంగా పండితులకు పీఈటీ సమస్య పరిష్కరించాలన్నారు. 1-7-2023 నుండి పే రివిజన్ చేయాల్సి ఉన్నందున, వెంటనే ఇంటీరియరమ్ రిలీఫ్ ఐఆర్ ప్రకటించి పీఆర్సి కమిటీని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. పలు రాష్ట్రాల్లో పాత పెన్షన్ పునరుద్దరిస్తున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాబోయే ఎన్నికలకు ముందుగానే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు సుంకిశాల ప్రభాకర్‌రావు, టీఆర్‌టీఎఫ్ నాయకులు నాగరాజు, రాంచంద్రం, మహేష్, బాలకిషన్, మహేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ట్రాఫిక్ సిఐగా ప్రవీణ్ కుమార్ బాధ్యతలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం ట్రాఫిక్ సిఐగా టి.ప్రవీణ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సిఐగా పని చేసిన కె.ప్రవీణ్ కుమార్ శ్రీరాంపూర్ మహిళా పోలీస్ స్టేషన్‌కు బదిలీ కాగా, అదే స్థానంలో అక్కడ పని చేసిన టి.ప్రవీణ్ కుమార్ రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లోని ఎస్ఐలు, సిబ్బంది నూతన సిఐకి పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**రాష్ట్ర మైనారిటీ ప్రభుత్వ సలహదారు, మైనారిటీ గురుకుల అధ్యక్షులు ఏకే ఖాన్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



వాతావరణ పరిస్థితులు మారిన నేపథ్యంలో గురుకుల పాఠశాలలోని అధికారులు అప్రమత్తంగా ఉంటూ విద్యార్థినుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర మైనారిటీ ప్రభుత్వ సలహదారు, మైనారిటీ గురుకుల అధ్యక్షులు ఏకే ఖాన్ అన్నారు. శుక్రవారం రంగంపల్లిలో ఉన్న మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఏకే ఖాన్ పరిశీలించారు. మైనారిటీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో తరగతి గదులు, డార్మేటరీ, భోజన గది, వంట శాల, స్టోర్ రూం, పాఠశాల పరిసరాలను ఆయన పరిశీలించారు. విద్యార్థినులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, విద్యార్థుల సంఖ్య ప్రకారం అవసరమైన ఆహారం ఎప్పటికప్పుడు అందించాలని, నిల్వఉంచిన ఆహారం అందించవద్దని, విద్యార్థులకు ఆహారంలో వినియోగించే కూరగాయలు, ఇతర పదార్థాల నాణ్యతగా, పరిశుభ్రంగా ఉండాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మద్, విజిలెన్స్ అధికారులు అక్రమం పాషా, షౌకత్ అలీ, ప్రిన్సిపాల్‌లు భాగ్యలక్ష్మి, అస్మా జబిన్, సంబంధిత అధికారులు, తదితరులటున్నారు.

## నిరంతర వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**తహసీల్దార్ మధుసుదన్‌రెడ్డి**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

నిరంతరం కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ మధుసుదన్‌రెడ్డి కోరారు, భారి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎవరికైనా ఇండ్లు శిథిలావస్థకు చేరుకుని ఉంటే వేరు ఇండ్లలో నివాసముండాలన్నారు. వర్షాల కారణంగా ఏవ్వరి ఇండ్లయినా కూలిపోతే గ్రామాల్లోని వీఆర్ఎలకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎగువ మానేరు ప్రాజెక్టు పరిసరాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెరువులు, వాగుల వద్దకు ఎవ్వరు వెళ్లకూడదని సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని, పొలాలకు వెళ్లే రైతులు ప్రవహిస్తున్న వాగులు దాటే సహసం చేయకూడదని అన్నారు. వర్షాలు తగ్గేంత వరకు అధికారులు చెప్పె సూచనలు పాటించాలని పేర్కొన్నారు.

## రెండవసారి మండల సర్వసభ్య సమావేశం వాయిదా

**- కోరం లేకనే వాయిదా పడుతున్న వైనం**

**- మండలంలో పేరుకుపోతున్న సమస్యలు**

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ అధ్యక్షతన నిర్వహించాల్సి ఉంచాల్సి ఉండగా కోరం లేక వాయిదా పడింది. గత ఏప్రిల్ 25న సర్వసభ్య సమావేశం తలపెట్టగా ఎంపిటిసి సభ్యులు హాజరు కాకపోవడంతో వాయిదా వేశారు. తిరిగి మూడు నెలల తరువాత నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశం కూడా వాయిదా పడింది. దీంతో మండలంలో సమస్యలు ఎక్కడికక్కడ పేరుకుపోయాయి. దీంతో ప్రజలు నానా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. మూడు నెలల కోసారి నిర్వహించే మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సమస్యల పరిష్కారానికి వేదిక కావాలని ప్రజలు కోరుకుంటున్న సమయంలో రెండవ సారి కూడా వాయిదా పడటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకు ముందు నిర్వహించిన సర్వసభ్య సమావేశాలకు కూడా కొందరు శాఖల అధికారులు హాజరు కాగా, మరికొన్ని శాఖల అధికారులు గైర్హాజరు కావడంతో సభ్యులు వారు నిలిదీసిన సంఘటనలు ఉన్నాయి. అయినప్పటికీ శుక్రవారం నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశానికి 12గంటల అయ్యే వరకు కొన్ని శాఖల అధికారులు మాత్రమే హాజరు హాజరయ్యారు. దీంతో మండల పరిషత్ అధికారి అధికారులను, ప్రజాప్రతినిధులు సమన్వయపరచడంలో విఫలమవు తున్నాడని పలువురు ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతుంది. మండల సర్వసభ్య సమావేశం ద్వారా ఆయా గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఆశగా చూస్తున్న ప్రజలకు రెండవ సారి కూడా మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడటంతో నిరాశే ఎదురయ్యింది. మరో వైపు గ్రామ పంచాయతీ సిబ్బంది నిరవధిక సమ్మెలో ఉండటంలో సమస్యలు మరింత జఠిలమవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### సాకులు చెబుతూ వాయిదా వేయడం సరికాదు

**- అడవి శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి**



మండల సర్వసభ్య సమావేశం నిర్వహణలో ఎంపిడిఓ సాకులు చెబుతూ వాయిదా వేయడం సరికాదని అడవి శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి అన్నారు. గత ఏప్రిల్ నెలలో నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశం అధికార పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలతో వాయిదా వేశారని, ఇప్పుడేమో కోరం లేదని చెబుతూ మళ్లీ వాయిదా వేశారని, దీంతో తమ గ్రామాల్లో సమస్యలను ఎలా విన్నవించుకొని పరిష్కరించుకోవాలని ప్రశ్నించారు. అధికారులు, ప్రజాప్రతినిధులను సమన్వయ ఎందుకు చేయడం లేదని ఎంపిడిఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశం రెండు సార్లు వాయిదా పడటం వల్ల గ్రామంలో ప్రజల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి వెంటనే సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ పార్టీలో యువకుల చేరిక


ఖానాపూర్, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై నియోజకవర్గ నాయకులు భుక్యా జాన్సన్ నాయక్ నాయకత్వాన్ని బలపరుస్తు శనిగారపు శ్రావణ్ ఆధ్వర్యంలో ఏర్పచింతల్ గ్రామానికి చెందిన యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కొడారి రంజిత్, జెట్టిసాయి, పవన్, ఆకుల నవీన్,పొలాస మహేష్ పాల్గొన్నారు.




## కాలనీ వాసుల ఇబ్బందులు తీర్చాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని 9వ వార్డులోని తిరుమల తిరుపతి కళ్యాణ మండపం వెనుకాల, పెద్దమ్మ గుడి సమీపంలో వర్షపు నీరు చేరి దోమలు ఎక్కువగా తయారై కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇబ్బందులను తీర్చాలని కాలనీ వాసులు కోరుతున్నారు. గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు నీరు నిల్వ కావడంతో తీవ్రంగా దోమలు వృద్ధి చెందడంతో అవస్థలు పడుతున్నామని, దోమలతో రోగాల బారిన పడే అవకాశం ఉందని, మున్సిపల్ అధికారులు స్పందించి మురికి నీరు తొలగించాలని కోరుతున్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి స్పందన

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో స్థానిక పద్మశాలీ కళ్యాణ భవనంలో కరీంనగర్ రేకుర్తి కంటి వైద్యశాఖ సహకారంతో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా రేకుర్తి వైద్యులు ప్రభాకర్ సుమారు 70మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. వీరిలో 32మందిని ఉచితంగా ఆపరేషన్ కొరకు ఎంపిక చేసి స్వంత బస్సులో రేకుర్తి కంటి ఆస్పత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వనపర్తి చంద్రమోహన్, కుందారపు మహేందర్, కోశాధికారి అనంత కృష్ణప్రసాద్, క్లబ్ సభ్యులు గంధ దిలీప్‌రావు, ఆడెపు మధు, ఎలిమిల్ల ఉపాకిరణ్, గుంటుక సురేష్‌బాబు, పోతని ప్రవీణ్‌కుమార్, పోల రఘునందన్, దండంరాజు స్వరాజ్, గంగాధర్, నారాయణ, రవీందర్, గుణాకర్‌రెడ్డి, భూమారెడ్డి, రవీందర్, రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం నగర పాలక సంస్థ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతోపాటు ఎల్లంపల్లి ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్న నేపథ్యంలో రామగుండం నగర పాలక సంస్థ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ సుచరణ్, సూపరింటెండెంట్ మనోహర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు శ్యాం, నాగభూషణం, సునీల్‌తోపాటు శానిటరీ సూపర్ వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి, అత్యవసరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆదేశాలు జారీ చేశారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో 24గంటల పాటు కాల్ సెంటర్ సేవలు అందుబాటులో ఉంచాలని ఆదేశాలు జారీ చేశారు. సహాయం కోసం ఫోన్ వచ్చిన తక్షణమే డిసాస్టర్ రెస్పాన్స్ టీమ్ స్పందించేలా వాహానాలు, ఇంధనం, పని ముట్లు సిద్ధంగా ఉండాలని అన్నారు. గత అనుభవాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలను ముందుగానే గుర్తించి అప్రమత్తం చేయాలని అన్నారు. శిథిలావస్థలో ఉన్న భవనాలు గుర్తించాలని అన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ సమన్వయంతో మెడికల్ క్యాంప్‌లు నిర్వహించాలని సూచించారు.

# జగిత్యాల వార్త

## హాలో మాదిగ ఛలో జగిత్యాల

**-విశ్వరూపం మహాసభ కరపత్రం ఆవిష్కరణ**

**-27న జగిత్యాలకు మందకృష్ణ మాదిగ రాక**

జగిత్యాల, ప్రభాతవార్త :



ఈనెల 27న జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగే మాదిగల విశ్వరూప మహాసభ సన్నాహక సదస్సు కరపత్రం ఆవిష్కరించడం జరిగిందని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కన్వీనర్ దూమాల గంగారాం అన్నారు. శుక్రవారం స్థానిక గాంధీనగర్‌లో పట్టణ ఇంచార్జీ బొల్లారపు దివాకర్ మాదిగ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. విశ్వరూప మహాసభను విజయవంతం చేయడానికి జిల్లాలోని అన్ని గ్రామాల్లో నిర్మాణం చేపట్టి ఈ కార్యక్రమ రూపకల్పన జరిగిందన్నారు. ఈ మహాసభకు మందకృష్ణ మాదిగ రానున్నారని దుమాల గంగారాం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా కన్వీనర్ సురుగు శ్రీనివాస్, 11వ వార్డు యూత్ అధ్యక్షులు మల్యాల అనిల్ 12వ వార్డు యూత్ అధ్యక్షులు నితిన్, రవి, మల్లేష్, చంద్రయ్య, రాజబాబు, రాజేష్, శివకృష్ణ, రవి, నిరంజన్, రమేష్, బీమయ్య, రాజేష్, సాయికృష్ణ, వినీత్, శ్రీరామ్, నితిన్, బన్నీ, రాహుల్, రిషి, నివాస్, విఘ్నేష్, కిషోర్, రమేష్, విష్ణు, వరణ్, బన్ని, సురేందర్, రవికుమార్, లడ్డు, బబ్లూ, అబిరామ్, చరణ్, అజయ్, శివ, అరుణ్‌లు ఉన్నారు.

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలకు జాబ్‌మేళా

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు ఆదర్శ నెక్సా జగిత్యాలలో గల టీంలీడర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, రిలేషన్ షిప్ ఆఫీసర్, సీనియర్ రిలేషన్ షిప్ ఆఫీసర్, సర్వీస్ అడ్వైసర్, ఎపి బయో ఫెర్టిలైజర్ హైదరాబాద్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ తదితర ఉద్యోగాలకు 24/07/2023 సోమవారం రోజున జగిత్యాలలోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి బి. సత్యమ్మ తెలియజేశారు. 20 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, మెకానిక్, ఐటిఐ డీసెల్ మెకానిక్, ఐటిఐ ఎలక్ట్రీషియన్, ఐటిఐ వెల్డర్ మొదలగు అర్హతలు కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులు అర్హులు. నెలసరి వేతనం రూ.8000/- నుండి 20 వేల వరకు సంపాదించవచ్చని తెలిపారు. ఇంటర్వ్యూ జరిగే ప్రదేశం జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయ సముదాయం నెంబర్ 218 రెండవ అంతస్తు ఉదయం 11.00 గంటలకు 24వ తారీకు 2 గంటల లోపు అందించగలరు. మరిన్ని వివరాలకు 9052433361, 9963177056 లకు సంప్రదించండి.

## ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని వార్డునెంబర్ 33 భాగ్యనగర్ రాధాకృష్ణ మందిరం కాలనీలో ప్రతీ ఇంటిలో నిల్వ ఉన్న అపరిశుభ్ర నీటిని తొలగించుకునేవిధంగా అవగాహన కల్పించారు. నీటి తొట్టెలు, పాత ట్యాంకులు, నిరుపయోగంగా ఉన్న పాత్రల్లో నిల్వ ఉన్న నీటిని పారబోయించి, శుభ్రం చేయించారు. ఇంటి పరిసరాల్లో వరద నీరు నిల్వ ఉంచకుండా చూసుకోవాలని సూచించారు. గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు నీరు రోడ్లపై ఆగిపోయి ప్రజలకు ఇబ్బందిగా మారిందన్నారు. మురుగునీటి నాళాల్లోకి నీరు సక్రమంగా పోయేవిధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఇందులో శానిటరీ ఇన్స్‌పెక్టర్ దేవిదాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బిసిలకు గొర్లు, బర్లు తప్ప కెసిఆర్ ఏమిచ్చారు !

**- ఒక్క శాతం ఉన్న అగ్ర కులాల్లోనే దేశ సంపద**

**- బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్రంలో అధికసంఖ్యలో ఉన్న బిసిలను కెసిఆర్ మోసం చేస్తున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా జూలపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిసిలకు కెసిఆర్ గొర్లు, బర్లు తప్ప ఏం ఇచ్చారని ప్రశ్నించారు. దేశంలో బిసి కుల గణన చేపట్టి, బిసిలకు చట్ట సభల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 52శాతం ఉన్న బిసిలకు కేవలం 23 మంది ఎమ్మెల్యేలే ఉన్నారని అన్నారు. ఎంబిసిల కార్పొరేషన్‌కు బడ్జెట్‌లో రూ.2433 కోట్లు కేటాయించి కేవలం 7కోట్లు మాత్రమే విడుదల చేశారని అన్నారు. 99శాతం జనాభా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాల చేతుల్లో సంపద లేదన్న ఆయన కేవలం ఒక్క శాతం ఉన్న అగ్ర కులాల చేతుల్లో సంపద కేంద్రీకృతమైందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే కుల, చేతి వృత్తులకు, మైనారిటీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేస్తున్నారని విమర్శించారు. గొర్రెల పంపిణీ, గృహ లక్ష్మి, కళ్యాణ లక్ష్మి సంక్షేమ పథకాలు పేదలకు ప్రకటించి లక్షల కోట్ల రూపాయలను కల్వకుంట్ల కుటుంబం దోచుకుంటుందని ఆరోపించారు. బిఎస్పి అధికారంలోకి రాగానే బిసిలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సిఎం కెసిఆర్ కమీషన్లకు కక్కుర్తి పడి బడా కాంట్రాక్టులన్ని మెగా కంపెనీకి కట్టబెట్టారని అన్నారు. మేఘా కంపెనీకి కాంట్రాక్టులిస్తేనే కెసిఆర్‌కు కమీషన్లు వస్తాయని ఆరోపించారు. 8వేల కోట్ల బడ్జెట్‌తో మన ఊరు మన బడి నిధులను మెగా కంపెనీకి కట్టబెట్టి పనులు పూర్తి చేయలేదని అన్నారు. ఓట్లు వేసేది పేద ప్రజలైతే కాంట్రాక్టులని ఆధిపత్య వర్గాల బడా కాంట్రాక్టర్లకు దక్కుతున్నాయని అన్నారు. వడ్కాపూర్-దూళికట్ట మధ్య బ్రిడ్జి నిర్మించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. వర్షాకాలంలో ప్రజల రాకపోలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని అన్నారు. మానేరు వాగులో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న ప్రభుత్వం చోద్యం చూస్తుందని, మంత్రి కొప్పుల ఈశ్వర్ స్వగ్రామం, స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి దత్తత గ్రామం కుమ్మరి కుంటలో అనేక సమస్యలున్నాయని అన్నారు. సిఎం కెసిఆర్‌తో అవమానానికి గురైన మంత్రి కొప్పుల ఈశ్వర్ తక్షణమే తిరుగుబాటు చేసి బిఎస్పిలో చేరాలని అన్నారు. ఎన్నికల ముందు అనేక హామీలతో కెసిఆర్ ప్రజలను మభ్య పెట్టేందుకే, మైనారిటీలు, బిసి కుల చేతులతో లక్ష రూపాయల రుణ సాయం చేస్తామని దొంగ హామీలు ఇస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి పీఠంపై బహుజనుడే కూర్చోవాలని లక్ష్యంతో బిఎస్పి పోరాడుతుందని అన్నారు. బహుజన రాజ్యాధికార యాత్రలో పలు గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరించారు. కాచాపూర్, వడ్కాపూర్, కుమ్మరి కుంట, జూలపల్లి, పెద్దాపూర్‌లో కొనసాగింది. యాత్రలో బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దాసరి హనుమయ్య, బిఎస్పి నియోజక వర్గ ఇన్‌ఛార్జి దాసరి ఉష, జిల్లా అధ్యక్షులు గొట్టె రాజు, ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, జోనల్, నియోజక వర్గం అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య, ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సతూరి అనిల్, కోశాధికారి ఎండి. రియాజ్, మహిళా కన్వీనర్ కుమ్మరి సవిత, జిల్లా ఇన్‌ఛార్జి బాల కళ్యాణ్ పంజా, మెలుమూరి చంద్రశేఖర్ తదితరులున్నారు.

## దేవాలయాల అభివృద్ధికి టిటిడి రూ.50లక్షలు ప్రపోజల్

**మంత్రికి కృతజ్ఞతలు**

**తెలిపిన గొల్లపల్లి బారాస మండల నాయకులు**

గొల్లపల్లి, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ టిటిడి బోర్డుకు టిటిడి బోర్డు మెంబర్ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ద్వారా టిటిడి బోర్డు చైర్మన్ సుబ్బారెడ్డిని 5 దేవాలయాలకు నిధులు మంజూరు చేయాలని కోరగా 5 దేవాలయాలకు రూ.10 లక్షల చొప్పున 50 లక్షలు ప్రపోజల్‌తో టిటిడి బోర్డు నుండి డా.ఎం. రాంనందన్ ఇన్స్పెక్షన్ అధికారి టిటిడి గొల్లపల్లి మండలంలోని వెంగళాపూర్ రేణుక ఎల్లమ్మ దేవాలయం, రాపెల్లి గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవాలయం సందర్శించి డిటెయిల్స్ తీసుకోవడం జరిగింది. వారి వెంట ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్, గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఉప సర్పంచ్‌లు, దేవాలయాల కమిటీ మెంబర్లు, గ్రామాల నాయకులు పాల్గొన్నారు. ఈ నిధులు మంజూరు చేయడానికి ఎంతో కృషి చేసిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కి గ్రామాల ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ మెంబర్లు, భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్థికసాయం అందజేత

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలంలోని పద్మనగర్ గ్రామానికి చెందిన అంబటి సురేష్ అనే నేత కార్మికుడు శుక్రవారం అప్పుల బాధ తాళలేక ఉరివేసుకొని చనిపోగా అతని కుటుంబాన్ని టెక్స్‌టైల్ పార్క్ జాఫర్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున 27 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ సురేష్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వం స్పందించి టెక్స్‌టైల్ పార్కులో పరిశ్రమలు తెరిపించి కార్మికులకు పని కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## బెల్లం సరఫరాదారుకు రూ.1లక్ష జరిమానా

పాలకుర్తి, ప్రభాతవార్త.



గుడుంబా తయారీలో వినియో గించే బెల్లంను అక్రమంగా సరఫరా చేసే పాలకుర్తి మండలం జిడినగర్‌కు చెందిన సంపంగి కుమార్‌కు ఎక్సైజ్ అధికారులు లక్ష రూపాయల జరిమానా విధించారు. ఈ మేరకు సంపంగి కుమార్ శుక్రవారం ఎక్సైజ్ అధికారులకు చాలన్ రూపంలో లక్ష రూపాయలను చెల్లించాడు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సంపంగి కుమార్ కొంత మందితోకలిసి మహారాష్ట్రలోని వీరూర్ నుంచి బెల్లాన్ని తీసుకు వచ్చి గుడుంబా తయారీదారులకు అమ్మేవాడు. సమాచారం అందుకున్న ఎక్సైజ్ అధికారులు గత జనవరిలో సంపంగి కుమార్, మరికొంత మందిని అరెస్ట్ చేసి సత్ప్రవర్తన కోసం రామగుండం ముందు బైండోవర్ చేశారు. అయినప్పటికీ సంపంగి కుమార్‌లో మార్పు రాకపోగా బెల్లం వ్యాపారాన్ని కొనసాగించాడు. మరోసారి ఇతన్ని పోలీసులు అరెస్ట్ చేసి పాలకుర్తి తహశీల్దార్ ముందు బైండోవర్ చేశారు. దీంతో పాలకుర్తి తహశీల్దార్ లక్ష రూపాయల జరిమానా విధించారు. ఇందులో భాగంగానే సంపంగి కుమార్ శుక్రవారం రామగుండం ఎక్సైజ్ సిఐ సుంకరి రమేష్‌కు జరిమానా చలానాను అందజేశారు.

## శ్రీనగర్ కాలనీలో పర్యటించిన మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కాలనీలో మురుగునీటి నాళాలు, కల్వర్టు సమస్యల గురించి శుక్రవారం రోజు మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ శ్రీనగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలో కాలినడకన తిరుగుతూ మురుగునీటి నాళాలను పరిశీలించారు. ప్రజలకు సౌకర్యార్థం తాత్కాలికంగా మురుగునీటి నాళాలు, తదితర సమస్యలు పరిష్కరించి రానున్న రోజుల్లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సహకారంతో నూతన కల్వర్టు, నాళాలు, పలు అభివృద్ధి పనులు చేపట్టి శాశ్వతంగా సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అందుకు స్థానిక కౌన్సిలర్ రామగోని తులసీ నర్సాగౌడ్, కాలనీ అభివృద్ధి కమిటి పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు.

మెటుపల్లి వార్త

## కొండగట్టు వెళ్లే ప్రధాన రహదారిలో రాకపోకల దారి మళ్లింపు

**- డీఎస్పీ నాగేంద్రచారి**

వేములవాడటౌన్, ప్రభాతవార్త :

వేములవాడ నుండి కొండగట్టు వెళ్లే ప్రధాన రహదారి శాత్రాజుపల్లి బ్రిడ్జి నిర్మాణం వద్ద భారీ వర్షాల కారణంగా గంజివాగు వర్షపు నీటి తాకిడికి మట్టిరోడ్డు తెగిపోవడంతో రాకపోకలను నిలిపివేశారు. అటుగా వెళ్లే వాహనదారులు, గ్రామస్తులు చెక్కపల్లి నుండి నూకలమర్రి, నమిలిగుండుపల్లి, వట్టెంల మీదుగా వెళ్లాలని డీఎస్పీ నాగేంద్రచారి సూచించారు. ప్రజలు అత్యవసర పరిస్థితిలో తప్ప బయటకు రావద్దని సూచించారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు వంకలు

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణ శివారులోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో ఒర్రె ఉధృతంగా ప్రవహిస్తుంది. శాత్రాజుపల్లి గంజివాగు, హన్మాజీపేట నక్కవాగు గురువారం రాత్రి కురిసిన అధిక వర్షాలకు వాగులు వంకలు ప్రవాహం ప్రారంభం కావడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారులు ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేస్తున్నారు.

## గోడ కూలి ప్రమాదంలో గాయపడ్డ మూగజీవాలకు మందులు అందజేత

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని గండిలచ్చపేట గ్రామంలో భారీ వర్షానికి గోడకూలి ప్రమాదంలో గాయపడ్డ మేకలకు, గొర్రెలకు పశుశాఖ ఆధ్వర్యంలో అందజేసిన మందులను బిఆర్ఎస్ నాయకులు బాబు, ప్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్‌లు మేకల కాపరి బుచ్చన్నగారి ఎల్లయ్యకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోడకూలి గోడకూలి 20 మేకలు మృతిచెందడంతో సుమారు నాలుగు లక్షల రూపాయల వరకు గొర్రెల కాపరికి నష్టం జరిగిందని అన్నారు. నిరుపేదల మేకల కాపరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## ఎస్టీజాబితాలో చేర్చాలని బండి సంజయ్‌కి వినతిపత్రం

కాగజ్‌నగర్ టౌన్ ,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర మాలీ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని దీనిపై పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందేలా మద్దతు తెలుపాలని తెలంగాణ రాష్ట్ర మాలీ సంఘం అధ్యక్షుడు లెండుగురె శ్యామ్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి శ్రీకాంత్, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొంగ సత్యనారాయణ,మాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వాగులు ఒర్రెల వద్దకు వెళ్లకుండా పోలీసుశాఖ ఆధ్వర్యంలో భారీకేడ్లు ఏర్పాటు

తంగళపల్లి, ప్రభాతవార్త :



భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు తంగళపల్లి మండలంలోని వాగులు, ఒర్రెల వద్దకు ఎవ్వరూ వెళ్లకుండా పోలీసుశాఖ ఆధ్వర్యంలో బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలు సురక్షితం కోసం ఏర్పాటు చేసిన భారికేడ్లను డీఎస్పీ విశ్వప్రసాద్, సిఐ ఉపేందర్, ఎస్ఐ లక్ష్మారెడ్డిలు పరిశీలించారు. విస్తారంగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో మండల ప్రజలు, రైతులు తగు జాగ్రత్తలు వహించాలని కోరారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన జగిత్యాల డిఎస్పీ వెంకటస్వామి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల డిఎస్పీగా నూతనంగా నియామకమైన వెంకటస్వామి శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో షేక్ యాస్మిన్ భాషను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## పజలు అప్రమత్తంగా ఉండాలి

దహెగాం ,ప్రభాతవార్త :

ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని దహెగాం తహసీల్దార్ రాథోడ్ ప్రహ్లాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు, మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా అడా ప్రాజెక్టులో వరద నీరు చేరడంతో ప్రాజెక్టు గేట్లు ఎత్తే అవకాశం ఉన్నందున లో తట్టు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరు కూడా వాగులు, ఒర్రెలు దాటవద్దని పశువుల, మేకల కాపరులు వాగులు దాటి మేత కొరకు వెళ్లవద్దని సూచించారు. రైతులు చేను పనులు చేసేటప్పుడు విషకీటకాలు ఉండే ప్రమాదం ఉంది. జాగ్రత్తగా పనులు చేసుకోవాలని తెలిపారు. సెనరికుంట గ్రామ రెవిన్యూ సహాయకులు విజయ్‌కుమార్, గ్రామ పెద్దలు ఉన్నారు.

## ఎడతెరిపి లేని వాన...

చింతలమానేపల్లి ,ప్రభాతవార్త :

మండలంలోని గత మూడు, నాలుగు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. దీంతో మండలంలోని వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. దిందా-కేతిని గ్రామాల మధ్య ఉన్న వాగు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో దిందా గ్రామస్తులకు రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. బాహ్య ప్రపంచంలో సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. గూడెం ప్రాణహిత నది ఉప్పొంగి ప్రపంచంతో సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. గూడెం ప్రాణహిత నది ఉప్పొంగి ప్రవహిస్తుంది. బాబాసాగర్ నాయికపు గూడెం వాగు, బాలాజీ అనుకోడ-రవీంద్ర నగర్‌లో లేవల్ వంతెనపై నీరు రావడంతో రాకపోలకలు ఇబ్బందులు ఏర్పాడ్డాయి. కాగా తహసీల్దార్ మస్సూర్ అలీ, ఎంపిడిఓ సత్యనారాయణ, ఎంపీఓ సుధాకర్‌రెడ్డి, ఎస్సై విజయ్ ప్రజలను అప్రమత్తం చేస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి ప్రదేశాల్లోకి ఎవరూ కూడా చేపలు పట్టేందుకు వెళ్లవద్దని సూచించారు. దిందా గ్రామానికి వెళ్లడానికి ప్రవేశం లేదని వాగు వద్ద బోర్డు ఏర్పాటుతో పాటు, తాళ్లతో వాగుకు అడ్డంగా కట్టించారు.

## టిఆర్ఎస్ పార్టీకి రోజులు దగ్గరపడ్డాయి

**- రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించిన కేటిఆర్**

**- జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్**

చందుర్తి, ప్రభాతవార్త :



రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ వక్రీకరించి, ట్విట్టర్లో తప్పుడు పోస్టులు పెడుతూ ప్రజలను, రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతాంగానికి కేవలం మూడు గంటల విద్యుత్ మాత్రమే ఇస్తామని రేవంత్‌రెడ్డి అనకపోయినా ఆయన మాటలను కేటీఆర్ తన అనుచరులు, వక్రీకరించి తన హాందాతనాన్ని కోల్పోయారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేకత ఏర్పడిందని గ్రహించిన కేటిఆర్ తమ ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో భాగంగా మూడు గంటల విద్యుత్ ఇచ్చే కాంగ్రెస్ కావాలా... మూడు పంటలు కావాలా... అంటూ గగ్గోలు పెడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో మూడు పంటలు పండుతున్నట్లయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేవలం రెండు పంటలకే రైతుబంధు ఎందుకు అందజేస్తున్నారని ప్రశ్నించారు. మిగతా ఒక పంటలకు అందించాల్సి నటువంటి రైతుబంధు కేసీఆర్ కుటుంబ ఖాతాల్లోకి మళ్లించుకున్నారా అని మండిపడ్డారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు అసత్యపు ప్రచారాలు, ఓటు బ్యాంకు రాజకీయాలు మానుకొని ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు సహించేది లేదన్నారు.

## రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :

రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని మండల వ్యవసాయాధికారి రామకృష్ణ అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ మండలంలోని రాస్పల్లి, సారసాలా గ్రామాలలో సందర్శించి గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పంటల పరిస్థితిని క్షేత్రస్థాయిలో సందర్శించి రైతులకు పలు సూచనలు,సలహాలు చేశారు. పత్తి పంటలో మొక్కల సాల్ల మధ్య నీరు నిల్వకుండా బయటకు పోయేలా చర్యలు తీసుకోవాలని, అధిక వర్షాల వలన ప్రతీ మొక్కలు పసుపు రంగులోకి మారే అవకాశం ఉన్నందున దీనిని అధిక మించడానికి మొక్క వయస్సును బట్టి 10 గ్రాముల పోటాషియం నైట్రేట్ లేదా 19:19:19 లీటరు నీటిలో కలిసి పిచికారి చేయాలని అన్నారు. అదే విధంగా పంట ఎదుగుదలను పెంచడానికి వర్షాలు తగ్గిన వెంటనే 25 కిలోల యూరియా 10 కిలోల పోటాష్ ఎరువులను మొక్కకు ఐదు సెంటీమీటర్ల దూరంలో చేసుకోవాలని అధిక తేమ వలన పత్తి మొక్కలను వేరుకుళ్లు తెగులు సోకడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది. దీని నివారణకు 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ (సీఓసీ) లేదా ఒక గ్రామం కార్బండజిమ్ లీటరు నీటికి కలిపి ఆ ద్రావణాన్ని తెగులు సోకిన మొక్కల పొదల చుట్టూ నేలపై వారం వ్యవధిలో రెండు సార్లు పోయాలని, అలాగే రైతులు అవసరం ఉంటే తప్ప పంటల పొలాలకు వెళ్లకూడదని సూచించారు. అవసరమైన ఎరువులు వేసి రైతులు ఖర్చు పెంచుకోకూడదని తెలిపారు. 9985328868 కాల్‌చేసి సలహాలు, సూచనలు, సందేహాలు నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఉన్నారు.

## లక్కీడ్రా పద్ధతిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ప్రవేశం కొరకు విద్యార్థుల ఎంపిక

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త :

2023-24 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశాలకు అర్హత గల షెడ్యూల్ కులములకు చెందిన విద్యార్థులను లక్కీడ్రా పద్ధతిని ఎంపిక చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధిశాఖ సజీవన్‌తో కలిసి లక్కీ డ్రా పద్ధతిన విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాలుతూ లక్కీ డ్రా పద్ధతిన విద్యార్థుల ఎంపిక ప్రక్రియ సజావుగా సాగిందని 1వ తరగతిలో ప్రవేశం కోసం 40 దరఖాస్తులు రాగా 31 మందిని అర్హులుగా గుర్తించి ఎంపిక చేయడం జరిగిందని 5వ తరగతిలో 71 దరఖాస్తులు రాగా 48 మందిని అర్హులుగా గుర్తించి 49 మందిని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు చిత్తశుద్ధితో చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని, జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, పీఎస్ఎడబ్ల్యుఆర్ఎస్ కోఆర్డినేటర్ , సంబంధిత శాఖల అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## అడుగుకో గుంతా..!

**-బురద రోడ్డులో కష్టంగా మారిన నడక**

**-మండల కేంద్రంలో అధ్వాన్నంగా రోడ్డు**

**-మరమ్మతులు చేపట్టని అధికారులు,పాలకులు**



కోనరావుపేట,ప్రభాతవార్త

అడుగు వేద్దామంటే గుంతా.. రోడ్డ బురదమాయం, అయినప్పటికి తప్పనిసరిగా వెళ్లాల్సిన పరిస్థితి. చినుకుపడితే చాలు రోడ్డంతా బురదమయంగా మారిపోయి నడవడానికి కష్టంగా మారుతోంది. ఇదంతా ఏదో మారుమూల గ్రామంలో కాదు. కోనరావుపేట మండల కేంద్రంలో ప్రధాన రోడ్డంతా బురదమాయం. బస్టాండ్ ప్రాంతం నుంచి ఎంపీడీవో,తహసీల్దార్ కార్యాలయాలతో పాటు గ్రామంలోకి వెళ్లె ప్రధాన రహదారి అంతా బురదమయంగా తయారైంది. పోలీస్‌స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట అడుగు అడుగు ఒక్క గుంత ఉంది. నాలుగు రోజులుగా కురుస్తున్న వానలకు రోడ్డంతా గుంతలుగా మారి వర్షం నీరంతా నిలిచింది. దీంతో మండల కేంద్రానికి ఇతర ప్రాంతాల వారు వచ్చేందుకు రోజు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలోనే పరిస్థితి ఇలా ఉంటే, మిగితా గ్రామాల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థమవుతుంది.ఇప్పటికైనా అధికారులు, పాలకులు పట్టించుకోని గుంతలమాయంగా మారిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



భారీ వర్షాల దృష్ట్యా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాట యంత్రాంగం అప్రమత్తమైందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూంను కలెక్టరేట్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని, ఏమైనా సమస్యలు ఉంటే కంట్రోల్ రూం నెంబర్ 7995070699కు ప్రజలు ఫోన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. కంట్రోల్ రూంలో మూడు షిఫ్ట్‌లో ఉద్యోగులు 24గంటల పాటు విధులు నిర్వహిస్తున్నారని, ప్రజల నుంచి ఫోన్ కాల్ ద్వారా వచ్చే సమాచారం సంబంధిత అధికారులకు అందిస్తారని, ఏమైనా సమస్యలుంటే ప్రజలు కంట్రోల్ రూం నెంబర్ 7995070699కు ఫోన్ చేసి తెలపాలని కలెక్టర్ తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని చిన్నలింగాపూర్ గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కులను గ్రామశాఖ అధ్యక్షులు రేగుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సర్పంచ్ అవినాష్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అవినాష్‌రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ రాజేశ్వరరావు, మండల రైతు సెల్ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు శ్యాగ దేవేందర్, పిట్ల రాజయ్య, వర్కల రామచంద్రం, గంగాపురం లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ జెఏసి మండల అధ్యక్షులుగా రత్న అశోక్

రామగిరి-ప్రభాతవార్త



మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కై పోరాడే సంస్థ మాదిగ జెఏసి అని పిడమర్తి రవి అన్నారు.మాదిగ జెఏసి రామగిరి మండల అధ్యక్షులుగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన రత్న అశోక్ ను నియమిస్తున్నట్లు మాదిగ జెఏసి వ్యవస్థాపకుడు మాజీ ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ డా.పిడమర్తి రవి నియామక పత్రాన్ని అందజేశారు.గ్రామ కమిటీలు వేసి మాదిగ జెఏసి ని మండలంలో బలోపేతం చేయాలని అన్నారు.నూతనంగా నియామకం అయినటువంటి రత్న అశోక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మాదిగ జెఏసి మండల అధ్యక్షులు గా ఎన్నిక చేసినందుకు డా.పిడమర్తి రవి కి కృతజ్ఞతలు తెలుపుతూ మాదిగ జెఏసి బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.తమ నియామకానికి సహకరించిన మాదిగ జెఏసి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు

**రామగిరి తహసిల్దార్ చల్లా రామోహన్**

రామగిరి-ప్రభాతవార్త

బేగంపేట గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమి సర్వే నెం.484.491 విస్తీర్ణం ఎ.3.00ల భూమిని బేగంపేటకు చెందిన ముత్తే చంద్రమౌళి ప్రభుత్వ భూమిని అక్రమముగా అన్యాక్రాంతము చేసుకొని అతని పక్కన భూములకు వెళ్ళనీయకుండా ఇబ్బంది పెడుతున్నారని చుట్టు పక్కల రైతులు తేది.27.06.22 రోజున జిల్లా అధికారులకు దరఖాస్తు చేశారని రామగిరి తహసిల్దార్ చల్లా రామోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి విషయంలో తేది.16.08.22 రోజున మరియు తేది.29.12.22 రోజున నోటీసు జారీ చేశామని తెలియజేశారు.అదేవిధంగా అప్పటి నుండి ఇప్పటి వరకు ఎలాంటి జవాబు రాతపూర్వకంగా ఇవ్వలేదని మరియు ఈ మధ్యకాలంలో అట్టి భూమిని మచ్చుపేట గ్రామానికి చెందిన దుండె రాజు తండ్రి వెంకటేష్ గారికి అమ్మడం జరిగిందని అతనికి కూడా నోటీసులు ఇచ్చినా కూడా జవాబులు ఇవ్వలేదన్నారు.కావునా ఇట్టి విషయంలో జిల్లా అధికారులకు తెలియజేశామని తెలిపారు.వారి ఆదేశాల మేరకు ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై మరియు ప్రభుత్వ భూమిని కొనుగోలు చేసిన వారిపై చర్య తీసుకోమని మౌఖిక ఆదేశాలతో వీరి ఇరువురిపై చర్య తీసుకోమని స్టేషన్ హౌస్ ఆఫిసర్ రామగిరి గారికి లేఖ వ్రాయడం జరిగిందని అన్నారు.ఇట్టి విషయంలో శుక్రవారం రోజు స్టేషన్ హౌస్ ఆఫిసర్ రామగిరి గారు ముత్తే చంద్రమౌళి ని రామగిరి తహసిల్దార్ ముందు బైండోవర్ చేశామని తెలిపారు.ఇకముందు ఆక్రమణకు గురి అయిన ప్రభుత్వ భూమిలో ఎవరు సాగు చేయకూడదని వారికి తెలియజేశామని అన్నారు.ఒకవేళ ఆ భూమిలోకి వెళితే క్రిమినల్ నమోదు చేయబడునని రామగిరి తహసిల్దార్ చల్లా రామోహన్ తెలిపారు.

## పేద ప్రజలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

**- సర్పంచ్ బైరి శ్రీవాణి**

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీలో లబ్దిదారులకు సర్పంచ్ బైరి శ్రీవాణి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు లబ్దిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అలువాల సాయి, వార్డు సభ్యులు బొద్దుల రాజేష్, దూస మహేందర్, కార్యదర్శి సలీం, బిఆర్ఎస్ నాయకులు జక్కని శేఖర్ పాల్గొన్నారు.




## కోనరావుపేట ఎంపీడీవో కార్యాలయాన్ని కార్మికుల ముట్టడి

కోనరావుపేట,ప్రభాతవార్త




కోనరావుపేట మండల పరిషత్ కార్యాలయాన్ని గ్రామ పంచాయతీ కార్మికులు ముట్టడించారు. శుక్రవారం కార్మికులు ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించి, వారి సమస్యల పై ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది రోజులు తమ న్యాయమైనా డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మె చేపట్టిన, ప్రభుత్వం నుంచి ఎలాంటి సానుకులంగా స్పందన రాలేదన్నారు. అందుకే తమ పోరాటాన్ని ఉధృతం చేసేందుకు కార్యాలయాన్ని ముట్టడికి శ్రీకారం చుట్టామన్నారు. కొన్నేళ్లుగా పంచాయతీ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నా చాలీ జీతాలతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. మల్టీపర్పస్ సిస్టమ్‌తో మరింతా కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా తమ వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సానుకులంగా తమ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## పొంగిపోర్లుతున్న మూలవాగు

**-పరివాహక గ్రామాలను అప్రమత్తం చేసిన పోలీసులు**

**-పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు**

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం మూలవాగు గట్టును పట్టుకోని ప్రవహిస్తుంది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వానలకు మూలవాగు గట్టు పట్టుకోని ప్రవహించడంతో కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మూలవాగు పరివాహ గ్రామాల ప్రజలకు పోలీస్‌లను అప్రమత్తం చేశారు. ప్రమాద రహదారుల వద్ద పోలీస్‌లు బారికేడ్లను ఏర్పాటు చేశారు. ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని సూచనలు చేశారు. రోజు కురుస్తున్న వానలకు కనగర్తిలో మాదాసు గంగవ్వ అనే మహిళ ఇల్లు కూలింది. కొండాపూర్ వద్ద స్టేజీ పెంటివాగు వంతెన కూలడంతో పోలీసులు రాకపోకలను నిలిపివేసి, ఎఎస్సై శ్రీనివాస్‌రెడ్డితో తన సిబ్బందితో బారికేడ్లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా మామిడిపల్లి గ్రామం వద్ద మూలవాగు కాజేవే నుంచి వరద నీరు పారడంతో ఇతర గ్రామాలకు వెళ్లెందుకు అంతరాయం ఏర్పడింది. వెంకట్రావుపేట, వట్టిమల్ల గ్రామాల వద్ద మూలవాగు పొంగిపొర్లి పారడంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.ఈ వానలు మరో మూడు, నాలుగు రోజులు కురుస్తాయనే వాతావరణ శాఖ సూచనలతో ప్రజలు అప్రమత్తంగా ఉండడంతో పాటు పాత ఇంట్లో నివాసం ఉండరాదని అధికారులు,పోలీసులు సూచిస్తున్నారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రామగిరి-ప్రభాతవార్త

"గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వార్షాలతో పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని రామగిరి మండలంలోని ప్రజలు,అధికారులు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని రామగిరి తహసిల్దార్ చల్లా రామోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాలు జారీ చేశారని ఆయన పేర్కొన్నారు.మండల అధికారులు అందరు అందుబాటులో ఉండాలని అదేవిధంగా ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

# ఇంటర్ గెస్ట్ లెక్చరర్లను రెన్యూవల్ చేయాలి

**- విద్యాబోర్డు కమిషనర్ నవీన్ మిట్టల్‌కు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లేఖ**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** దశాబ్దకాలంగా ఇంటర్మీడియట్ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్లుగా సేవలందిస్తూ,ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తున్న గెస్ట్ లెక్చరర్లను ఈ ఏడాది కూడా రెన్యూవల్ చేయాలని శుక్రవారం నాడు ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్‌కు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లేఖ రాసారు.తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ కళశాలల్లో గెస్ట్ ప్యాకల్టీ నియామకంలో గతంలో పనిచేసిన వారిని పరిగణలోకి తీసుకోకుండా కేవలం మెరిట్ ఆధారంగా నియామకం చేపట్టేందుకు ఇంటర్మీడియట్ బోర్డు నోటిఫికేషన్ జారీ చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా దశాబ్దకాలంగా పనిచేసిన 1654 మంది గెస్ట్ లెకర్చర్ల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని జీవన్‌రెడ్డి రాసిన లేఖలో పేర్కొన్నారు.దశాబ్ద కాలంగా గెస్ట్ లెక్చరర్లుగా పిజిపిహెచ్,సెట్,నెట్ చేసిన వారు సైతం పనిచేశారని అన్నారు.దశాబ్ద కాలంగా ఇంటర్మీడియట్ కళాశాలల్లో అంకిత భావంతో విద్యార్థులకు బోధన చేస్తూ,ఇంటర్ ఫలితాల్లో సైతం ప్రభుత్వ కళాశాలలను ముందు వరుసలో నిలుపడంతో తమవంతు సేవలందించాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో తమ ఉద్యోగానికి మరింత బద్రత లభిస్తుందనే నమ్మకంతో తెలంగాణ సాధన ఉద్యమంలో సైతం బాగస్వాములయ్యారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరించడంతో గెస్ట్ లెక్చరర్లు మరింత ఆశతో తమ ఉద్యోగాలను సైతం ఎప్పటికైనా శాశ్వత ప్రాతిపదికన క్రమబద్దీకరిస్తారని ఎదురుచూస్తున్న తరుణంలో ఈ ఏడాది గెస్ట్ లెక్చరర్లను రెన్యూవల్ చేయకుండా గెస్ట్ లెక్చరర్ల నోటిఫికేషన్ జారీ చేయడంతో దశాబ్ద కాలంగా విద్యార్థులకు సేవలందించిన గెస్ట్ లెక్చరర్లు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గెస్ట్ లెక్చరర్లు ఇతర వృత్తులకు వెళ్లలేక, నూతనంగా గెస్ట్ లెక్చరర్ల నియామకంలో యువతతో పోటిపడలేని పరిస్థితుల్లో,కనీసం సీనియారిటీని కూడా పరిగణలోకి తీసుకోకుండా,పీజిలో మెరిట్ ఆధారంగా లెక్చరర్ల భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీచేసి, నిరుద్యోగుల మధ్య, చిచ్చురేపుతున్నారనే భావనను తలపించేలా నోటిఫికేషన్ ఉందని చెప్పకతప్పదన్నారు.ప్రస్తుతం నోటిఫికేషన్‌లో కేవలం పిజి మెరిట్ ఆధారంగా గెస్ట్ లెక్చరర్ల నియామకం చేపట్టనుండటంతో దశాబ్దకాలంగా సేవలందించిన గెస్ట్ లెక్చరర్లు అవకాశాలు కోల్పోతున్నారని అన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో దశాబ్దకాలంగా గెస్ట్ లెక్చరర్లుగా సేవలందిస్తూ, ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తూ, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దుతున్న గెస్ట్ లెక్చరర్లను, గతం మాదిరిగానే ఈ ఏడాది కూడా రెన్యూవల్ చేసి,వారి సేవలను వినియోగించుకోవాలని ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్‌కు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి రాసిన లేఖలో కోరారు.

## కోరుట్ల నియోజకవర్గ బరిలో

# ఆరు "గురే" అభ్యర్థులు..?

**బీఆర్ఎస్ లైన్ క్లియర్.. కాంగ్రెస్‌లో 4గురు.. బీజేపీలో ఇద్దరు..?**

**కోరుట్ల, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికలకు ఇంకా 5నుండి 6నెలల గడువు మాత్రమే ఉండడంతో కోరుట్ల నియోజకవర్గంలో ఎన్నికల వేడి అప్పుడే రాజుకుంది. ఒకరిని మించి మరోకరు ప్రజల వద్దకు చేరి రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిని వివరించే ప్రయత్నం చేస్తున్నారు. అధికార పార్టీ నాయకులు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, విపక్ష పార్టీ తాము అధికారంలోకి వస్తే పలానా హామీలను నెరవేరుస్తామంటూ ప్రజలో నాడీని పట్టుకునే దిశగా ముందుకు సాగుతున్నారు.

**కోరుట్ల నియోజకవర్గంలో 6గురు అభ్యర్థులు..?**

కోరుట్ల నియోజకవర్గంలో గత ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులు బరిలో ఉండగా బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు విజయం సాధించగా, కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు రెండవ స్థానంలో, బీజేపీ అభ్యర్థి జెఎన్.వెంకట్‌లు మూడవ స్థానాల్లో నిలిచారు. కానీ ఈ సారి ఎన్నికలు గత ఎన్నికల విధంగా కాకుండా రసవత్తంగా సాగే పరిస్థితి నెలకొంది. కోరుట్ల నియోజకవర్గంలో 6గురికి పైగా అభ్యర్థులు బరిలో ఉండే పరిస్థితులు కనబడుతునాన్నయి. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ, ఎంఐఎం పార్టీ అభ్యర్థులతో పాటూ ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిశాంత్ కార్తీకేయతో పాటూ టికెట్టు దక్కని రెబల్స్ సైతం ఇండిపెండెంగ్ అభ్యర్థులుగా బరిలో ఉండే అవకాశం ఉంది.

**బీఆర్ఎస్ లైన్ క్లియర్ ..** బీఆర్ఎస్ పార్టీ నుండి కోరుట్ల ఎమెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు లేదా తన తనయుడు సంజయ్‌కుమార్‌లు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. కోరుట్ల ఎమెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు నిత్యం ప్రజల మధ్యే ఉంటూ ఎమెల్యేగా చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. సంజయ్‌కుమార్ తనదైన తీరిలో ఒక వైపు యువతకు ఉపాధి కల్పిస్తూ.. మరో వైపు గడప గడపకు సంజయ్‌కుమార్ అనే కార్యక్రమం పేర వార్డు వార్డులో కలియతిరుగుతూ ప్రజల ఆరోగ్య సమస్యలతో పాటూ వారి ఉన్న సమస్యలను పరిష్కరిస్తు ముందుకు వెళ్తున్నాడు. 4సార్లు ఎమెల్యేగా గెలిచి ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో కోరుట్ల నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని, తాము చేసిన అభివృద్ధిని చూసి నియోజకవర్గ ప్రజలు ఈ సారి ఎన్నికల్లో సైతం తమకే పట్టం కట్టబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఇద్దరిలో ఎవరికీ టికెట్టు వచ్చినా వారిని గెలుపించుకునేందుకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సిద్దంగా ఉంటూ వ్యూహాలు రచిస్తున్నారు.

**గందరగోళంగా కాంగ్రెస్..** కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ టికెట్టు ఎవరికీ ఇస్తారోనన్నా గందరగోళం ప్రజల్లో, నాయకుల్లో నెలకొనగా, గత ఎన్నికల విధంగానే ఈ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్‌లో రెబల్స్ బాధ తప్పేలా లేదని ప్రజలు ముచ్చటించుకుంటున్నారు. అధిష్టానం నుండి మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు తనయుడు జువ్వాడి నర్సింగరావుకు కాంగ్రెస్ టికెట్టు ఇస్తున్నారంటూ స్పష్టమైన హామీ ఉన్నట్లు సమాచారం. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని రెండవ స్థానంలో నిలిపామని, ఈ సారి తమకు టికెట్టు కేటాయిస్తే బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను ఓడించి విజయం సాధించే దిశగా పయనించేందుకు సన్నద్ధం అవుతున్నారు. కానీ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్టు ఆశించి బంగపడ్డ కొమొరెడ్డి రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఈ సారి కాంగ్రెస్ టికెట్టు బీసీలకు కేటాయించాలని కొమొరెడ్డి రాములు సతీమణి మాజీ ఎమెల్యే కొమొరెడ్డి జ్యోతక్క కాంగ్రెస్ పెద్దలపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. ఇటీవల మెట్‌పల్లి పట్టణంలో నియోజకవర్గ స్థాయి పాత్రికేయుల సమావేశం నిర్వహించి తమ బలాన్ని నిరూపించే ప్రయత్నం చేస్తూ తాము కూడా బరిలో ఉంటామంటూ కొమొరెడ్డి జ్యోతి సంకేతాలిచ్చారు. మరో వైపు కల్వకుంట్ల సుజీత్‌రావు, కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డిలు సైతం తమకు కాంగ్రెస్ పార్టీ టికెట్టు ఇస్తే నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామంటూ అధిష్టానం ముందు లాబియింగ్ చేస్తున్నట్లు వినికిడి. ఏది ఏమైనా ఈ నలుగురిలో కాంగ్రెస్ పార్టీ టికెట్టు ఎవరికీ దక్కినా రేబల్స్ బెడదతప్పేలా లేదని, టికెట్టు ముందుగానే ప్రకటిస్తే కొంతం లాభం చేకూరే అవకాశం ఉందని ప్రముఖులు అనుకుంటున్నారు.







**బీజేపీలో ద్విముఖ పోరు..** బీజేపీలో రెబర్స్ బాధ తక్కువే అయిన్నప్పటికీ ఈ సారి టికెట్టుపై ద్విముఖ పోరు తప్పేట్లు లేదు. గత ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా జెఎన్.వెంకట్ బరిలో ఉండగా మూడవ స్థానానికే పరిమితమయ్యారు. ఈ సారి టికెట్టు కోసం ఎలాంటి సమస్య ఉండదన్న సమయంలో బీజేపీ సీనియర్ నాయకులు సురభి భూంరావు తనయుడు సురభి నవీన్‌కుమార్ పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభలో బీజేపీ చేరారు. జెఎన్.వెంకట్, మాజీ జెడ్పీటీసీలు సునీత వెంకట్‌లు బీజేపీకి టికెట్టు వస్తుందంటూ నియోజకవర్గంలో ఉత్సాహంగా తిరుగుతున్నారు. కానీ సురభి భూంరావు తనయుడు సురభి నవీన్‌కుమార్ తనకే టికెట్టు వస్తుందని, పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నాడు. ప్రతి గ్రామంలోకి వెళ్లి కుల సంఘాల, ప్రజల సమస్యలు తెలుసుకోవడం, ఏ ఇంటా కష్టమచ్చినా ఆ ఇంటి తలుపుతట్టి నేనున్నానంటూ ప్రజల్లో భరోసా కల్పిస్తున్నాడు. పట్టణంలో బీజేపీ నాయకుల మధ్య ఉన్న అసమ్మతి నేతలందరికీ ఒక్క తాటిపైకి తెచ్చి నాయకులు, కార్యకర్తలందరినీ కలుపుకొని ముందుకు వెళ్తున్నాడు. ఈ సారి టికెట్టు నవీన్‌కుమార్‌కు దక్కే అవకాశం ఉందని బీజేపీ నాయకులు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. ఇదిలా ఉండగా బీజేపీ నుండి కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థిగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ పోటీ చేస్తారంటూ జోరుగా ప్రచారం సాగుతుంది. నియోజకవర్గంలో మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఈ విధంగా ఉండగా బీఎస్పీ, ఐఎంఐ పార్టీల అభ్యర్థులు పోటీ చేసేందుకు సమాయత్తం అవుతున్నట్లు వినికిడి. ఇటీవల బీజేపీని వీడినా బీజేపీ సీనియర్ నాయకురాలు పూదరి అరుణ కుమారుడు పూదరి నిశాంత్ కార్తీకేయ బీసీ కార్డుపై ఇండిపెండెంగ్ అభ్యర్థిగా పోటీ చేస్తానంటూ ప్రజలకు సంకేతాలిచ్చారు. కార్తీకేయ సైతం నియోజకవర్గంలో తనదైన శైలితో ప్రజలను కలుస్తూ ప్రజల దిక్కును మరుల్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. బీఎస్పీ, ఐఎంఐ పార్టీ అభ్యర్థులు పోటీలో లేకుంటే మాత్రం ముగ్గురు ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటూ ఒక ఇండిపెండెంగ్, టికెట్టు రానీ రెబల్స్ ఇండిపెండెంట్‌గా పోటీ చేసే అవకాశాలున్నాయి.

**కీలకంగా మారనున్న బీసీలు ...** కోరుట్ల నియోజవర్గంలో కోరుట్ల, మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాలుండగా ఈ నాలుగు మండలాల్లో బీసీలు అధికంగా ఉండడంతో ఈ ఎన్నికల్లో బీసీ ఓటర్లు కీలకంగా మారనున్నారు. బీసీ కులాలను ప్రసన్నం చేసుకునేందుకు అన్ని పార్టీల లీడర్లు బీసీ కుల సంఘ సభ్యులను కలుస్తూ ప్రసన్నం చేసుకుంటూ హామీలు గుప్పిస్తున్నారు. ఏదీ ఏమైనా ఈ సారి ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గ ప్రజలు ఎవరి పక్షాన నిలుస్తారో వేచిచూడాల్సి ఉంది.

## మాట నిలుపుకున్న మంత్రి ఈశ్వర్



**పెగడపల్లి - ప్రభాతవార్త :** మండలంలోని నామాపూర్ గ్రామంలో గత వారం రోజుల క్రితం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అభివృద్ధి పనులు ప్రారంభానికి వెళ్లారు. అక్కడి ప్రజలు జడ్పీహెచ్ఎస్ స్కూలు వరకు విద్యార్థులకు ఉన్నత విద్య దూర పాంత్రాలకు వెళ్లటం కోసం ఆర్టీసీ బస్సును నడిపించాలని మంత్రిని అడిగారు. గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా మంత్రి కరీంనగర్ డిపో మేనేజర్‌తో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించారు. మాట నిలుపుకున్న మంత్రి ఈశ్వర్‌ను శుక్రవారం కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో నామాపూర్ సర్పంచ్ ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్ది సంతోష్, నాయకులు చిర్ర రమణాకర్, అంబేద్కర్ కమిటి సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఎగువ మానేరులో పెరుగుతున్న నీటిమట్టం

**- 28 ఫీట్లకు చేరిన జలాశయ నీటి సామర్థ్యం**



**గంభీరావుపేట, ప్రభాతవార్త** గత మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారి వర్షాలకు గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టులో నీటి మట్టం రోజు రోజుకు పెరుగుతుంది. 31 ఫీట్ల సామర్థ్యం గల ప్రాజెక్టు జలాశయంలో శుక్రవారం వరకు 28 ఫీట్ల వరకు నీరు చేరుకుంది. ఎగువన కురుస్తున్న భారి వర్షాలకు ప్రాజెక్టుకు ప్రాణధారమైన సిద్దిపేట జిల్లా భూంపెల్లి మండలం కూడెల్లి-కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం పల్వంచ వాగుల ద్వారా భారిగా వస్తున్న వరదనీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుంది. మరో 24 గంటలు వర్షాలు ఇలాగే కొనసాగితే ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి పరవళ్లు తొక్కె అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎగువ మానేరు జలాశయంలోకి భారిగా వరదనీరు వచ్చి చేరుతుండడంలో ప్రాంత ప్రజలు ప్రాజెక్టు వద్దకు వెళ్లి నీటిని సందర్శిస్తున్నారు.

## కోరుట్ల భారీ వర్షం .. ఉధృతంగా ప్రవహిస్తున్న పూల్‌వాగు





**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలో గురువారం రాత్రి నుండి కోరుట్లలో భారీ వర్షం కురిసింది. స్థానిక ముత్యాల వాడ శివారు ప్రాంతంలో కొంత వరద రాగా, మద్దుల చెరువు, పాలమాకుల చెరువు, చిలుక చెరువు, కంచర కుంట నిండు కుండగా మారాయి. పట్టణంలోని పూల్‌వాగు ఉదయం ఉదృతంగా ప్రవహించగా, సాయంత్రం వరకు ఉదృత తగ్గి సాధారణ స్థితికి చేరుకుంది. మండలంలోని కలూర్ గ్రామంలో వాగుపై నుండి నీరు ప్రవహించడంతో ఉదయం పూట ప్రయాణాలకు అంతరాయం కలిగింది. మండలంలోని మోహన్‌రావుపేట్, వెంకటాపూర్ గ్రామంలోని చెరువు మత్తడి దూకగా పెద్ద ఎత్తున చేపలు రావడంతో ప్రజలంతా చేపలను పట్టుకున్నారు. మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామంలో కురిసిన వర్షానికి పెడిమాల భావన తన ముగ్గురు పిల్లలతో ఇంట్లో ఉండగా పెద్ద శబ్ధంతో ఇల్లు కూలగా, బయటకు పరిగెత్తే క్రమంలో కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలయ్యాయి. రెండు రోజుల పాటూ వర్షాలు భారీగా కురిసే అవకాశం ఉండడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు, ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సూచించారు.

కరీంనగర్ వార్త

# ఎగువ నుంచి వచ్చే వరద నీటిపై అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**



**కరీంనగర్ ప్రభాతవార్త:** భారీగా కురుస్తున్న వర్షాలతో ఎగువ నుండి లోయర్ మానేరు డ్యామ్‌లోకి వచ్చి చేరుతున్న వరద నీటిపై ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. శుక్రవారం ఉదయం లోయర్ మానేరు డ్యాం ప్రధాన గేట్ల వద్ద నీటి సామర్ధ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భారీగా కురుస్తున్న వర్షాలతో ఎగువ నుండి మానేరు డ్యాంలోకి నీరు వచ్చి చేరుతుందని, ప్రస్తుతానికి నీటి నిల్వ సాధారణ స్థాయిలోనే ఉన్నప్పటికీ, ఎప్పటికప్పుడు నీటి నిల్వలను పరిశీలించాలని, భారీగా నీరు వచ్చి ప్రమాదస్థాయిని దాటినట్లయితే మానేరు గేట్లను ఎత్తడానికి తగిన ఏర్పాట్లతో అధికారులు సిద్ధంగా ఉండాలని, లోతట్టు ప్రాంతం ప్రజలు, అధికారులను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ శివకుమార్, ఈఈ నాగభూషణం, తహసిల్దార్ సుధాకర్, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అమలయ్యే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.శుక్రవారం జిల్లా సమీకృత సముదాయాల భవనంలోని సమావేశం మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, వ్యవసాయ అధికారి,హార్టికల్చర్ అధికారుల ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ రైతులు,చిన్న,సన్నకారు రైతులు మాత్రమే ఈ కార్యక్రమాలకు అర్హులని,ఎంచుకున్న లబ్దిదారులకు 5 ఎకరాలలోపు మాత్రమే ఉండాలని తెలిపారు.లబ్దిదారులను వీలైనంత త్వరగా ఎంపిక చేసుకొని జాబ్‌కార్డులు మంజూరు చేయాలని,ఎస్టిమేట్ జనరేట్ చేసి ఫిట్టింగ్,ఇన్స్టాలేషన్ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పూజలు,పండ్ల తోటలు పెంచుటకు అనుగుణంగా భూమికి మట్టిపరీక్షలు చేయించాలని,గుంటలు తవ్వడానికి అనువైన స్థలాలను గుర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు.లబ్దిదారులకు అందించే రాయితీని నగదు రూపంలో రైతుల బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేయబడతాయని తెలిపారు.విద్యుత్ సౌకర్యం,నీటి సౌకర్యం కల్పించే విధంగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటికి ఎటువంటి ఇబ్బంది లేదని,కుంటలలో నీరు ఎప్పుడు నిల్వ ఉంటుందని తెలిపారు.గ్రామ స్థాయిలో,మండల స్థాయిలో ఎంపిపిలు,జెడ్పిటిసిలు,ఎఈఓలు,ఎపిఓలు ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామ పంచాయతీ ద్వారా గ్రామాలలో టాంటాం వేయించే విధంగా సర్పంచ్, కార్యదర్శులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.అలాగే రైతువేదికలు, క్లస్టర్ వారీగా,గ్రామాల వారీగా,అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్,జిల్లా గ్రామీణాభివృద్ది అధికారి లక్ష్మీ నారాయణ,జిల్లా వ్యవసాయ అధికారి సురేష్,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్‌సింగ్,అదనపు గ్రామీణ అభివృద్ది అధికారులు,వివిధ శాఖల అధికారులు,తదితరులు,సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై వెంటనే కేసులు నమోదు చేయాలి

**మొదటి పేజీ తరువాయి..**



శుక్రవారం కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలో కమీషనరేట్ పోలీసుల అర్ధ వార్షిక నేరసమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బారాయుడు మాట్లాడుతూ.. వివిధ రకాల నేరాల నియంత్రణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో గస్తీని ముమ్మరం చేయాలని చెప్పారు. శాంతిభద్రతలకు సంబంధించి ఎలాంటి సమాచారం అందిన సత్వరం స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని సేవలందించాలని తెలిపారు. పనిచేయని సీసీ కెమెరాలకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని చెప్పారు. ప్రధానంగా ప్రధాన కూడళ్లల్లోని కెమెరాలు పనిచేసే విధంగా చూసుకోవాలని తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి సీసీ కెమెరాలు పనితీరును సమీక్షించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రతిరోజూ పనిచేసే విధంగా చూసుకోవాలని చెప్పారు. సాంకేతిక కారణాలతో పని చేయకపోయినట్లయితే కమీషనరేట్ కేంద్రానికి వెంటనే సమాచారం అందించాలని చెప్పారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా విక్రయాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. వివిధ రకాల కేసులు చేదన కోసం ప్రత్యేక సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు ప్రతి కేసు వివరాలపై పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ఆకస్మిక తనిఖీలతో అక్రమ కార్యకలాపాలు నియంత్రణలోకి వస్తాయని చెప్పారు. గత ఎన్నికల సందర్భంగా నమోదైన కేసులు పరిష్కరించబడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేసుల పరిష్కారం కోసం ఇరువర్గాలను సంప్రదించాలని తెలిపారు. కొన్ని సున్నితమైన కేసుల నమోదు విషయంలో న్యాయ నిపుణులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు ఎస్.శ్రీనివాస్ (శాంతిభద్రతలు), జి.చంద్రమోహన్(పరిపాలన), అడిషనల్ డిసిపి(సిఏఆర్) భీంరావు, ట్రైనీ ఐపీఎస్ అధికారి గీత్ మహేష్ బాబా సాహెబ్, ఎసిపిలు నరేందర్, కరుణాకర్‌రావు, విజయ్‌కుమార్, మదన్‌లాల్, శ్రీనివాస్, సి.ప్రతాప్, కాశయ్య జీవన్‌రెడ్డి, ఎస్బిఐ జి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి..**



జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు ప్రజలు సహాయానికి టోల్‌ఫ్రీ నెం.18004254731కు కాల్ చేయాలని ఆయన తెలిపారు. పురాతన, శిథిల భవనాల గోడలు కూలే పరిస్థితులు ఉంటే వాటిని గుర్తించి నివాసితులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. జిల్లాలో ఉన్న చెరువులు, రిజర్వాయర్లు, కాల్వల నీటి నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. చెరువులు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆయన సూచించారు. జిల్లాలోని చెరువులు, కుంటలు, వాగులు, వంకల వద్ద మత్తడి పొంగిపొర్లే ప్రాంతాలను గుర్తించి 24 గంటలు పర్యవేక్షించాలని ఆయన అన్నారు. జిల్లా అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీఓ, ఎంపీవోలు మున్సిపల్ కమీషనర్లు భారీ వర్షాల నేపథ్యంలో హెడ్ క్వార్టర్‌లో ఉండి సమన్వయంతో పనులు చేయాలన్నారు. జిల్లాలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ పునరుద్ధరణ చర్యలు వేగవంతంగా చేపట్టాలని ఆయన అన్నారు. పరిస్థితులు మెరుగుపేడ వరకు చెరువులు, వాగుల వద్ద చేపలు పట్టడానికి అనుమతించవద్దని ఆయన అన్నారు. కల్వర్టులు, రోడ్లపై ప్రవాహాలు ఉన్నచోట రహదారిని మూసివేయాలని, ప్రజలు దాటకుండా భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి, జంతు నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓలు కే.మహేశ్వర్, హరిసింగ్, తహసిల్దార్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# జీపీ కార్మికులు ఒంటి కాలుపై నిరసన



**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల జీపీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట చేపడుతున్న సమ్మెలో భాగంగా శుక్రవారం జీపీ కార్మికులు వినూత్నంగా ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టుత్వం సర్పంధించి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జీపీ కార్మికులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడా వేడుకలను విజయవంతం చేయాలి

**- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు**



**మానకొండూర్,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత ప్రజల కోసం నిర్వహించే క్రీడా పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని సుడా క్యాంపు కార్యాలయం లో గూడూరు మమత-రామకృష్ణారావు సతీమణి మమత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడ అవగాహన సదస్సులో జీవి రామకృష్ణారావు పాల్గొని మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శరీర దారుఢ్యం తో ఆరోగ్యవంతంగా ఉంటారని మహిళలకు సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలను క్రీడలలో చైతన్య పరచడానికి ఇషా ఫౌండేషన్ పోటీలు నిర్వహించడం అభినందనీయంఅన్నారు. 14సంవత్సరాల నుంచి 80సంవత్సరాల వయస్సుగల వారు ఈ క్రీడల్లో పాల్గొనవచ్చన్నారు. వాలీబాల్ క్రీడా పోటీల్లో మొదటి బహుమతి 9వేలు, రెండవ బహుమతి 6వేలు, మూడవ బహుమతి 3వేలు, 4వ బహుమతి 2వేలు, (త్రోబాల్(మహిళలకు), మొదటి బహుమతి 5వేలు, రెండవ బహుమతి 3వేలు, మూడవ బహుమతి 2వేలు, 4వ బహుమతి 1500లతో పాటు 200లకు పైగా బహుమతులను అందజేస్తున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ క్రీడ పోటీలలో పాల్గొనే వారికి ఎలాంటి ప్రవేశ రుసుము లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఇషా ఫౌండేషన్ సభ్యులు శ్రావణ్, ఐకేపీ సీసీ జ్యోతి, మహిళలు పాల్గొన్నారు.

## చిగురుమామిడి జూనియర్ కళాశాల

# మాజీ ప్రిన్సిపాల్ హార్ట్ స్ట్రోక్‌తో మృతి



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్, ప్రస్తుత కరీంనగర్ జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారిని (డిఐఈఓ) టి రాజ్యలక్ష్మి శుక్రవారం రోజున హార్ట్ స్ట్రోక్ రావడంతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కళాశాల అధ్యాపకులు ఇల్లందుల సంపత్‌కుమార్ తెలిపారు. వీరు మాట్లాడుతూ 2010 సంవత్సరం నుండి 2018 వరకు కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసిన వీరు నూతన కళాశాల ఆవిర్భావం గురించి ఎంత గానో శ్రమించి, విద్యార్థుల కనీస సౌకర్యాల కొరకు కృషి చేశారని అన్నారు. నూతనంగా ఏర్పడిన కళాశాల కావడంతో విద్యార్థుల అడ్మిషన్ల నిమిత్తం గ్రామ గ్రామాన ప్రభుత్వ జూనియర్ కళాశాల గురించిన ప్రచారాన్ని కళాశాల సిబ్బందితో కలిసి ఎంతో ప్రయత్నం చేసి అడ్మిషన్ల సంఖ్య పెంపునకు కారణం అయ్యారని వారు అందించిన సేవలు మరువలేనివని అన్నారు. వీరి మృతి పట్ల తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు ఇల్లందుల సంపత్‌కుమార్, అధ్యాపకులు జనార్ధన్, గోవర్ధన్ రెడ్డి, మహేందర్, రవి, కృష్ణమోహన్, అనిత, మమత, స్వరూపరాణి, కళాశాల విద్యార్థులు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైశ్యులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి

**- రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటి వైస్ చైర్మన్ తాటిపల్లి రాజన్న**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

సిఎం కేసీఆర్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్య వైశ్యులకు తగిన ప్రాధాన్యత ఇచ్చి ఎమ్మెల్యే అభ్యర్థులుగా వైశ్యులకు సీట్లు కేటాయించాలని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటి వైస్ చైర్మన్ తాటిపల్లి రాజన్న అన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులతో ఆయన మాట్లాడుతూ.... గత 20 సంవత్సరాలుగా వైశ్యులకు రాజకీయంగా ఎలాంటి ప్రాతినిధ్యం లేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో 119 అసెంబ్లీ స్థానాలు ఉండగా వైశ్యులకు కేటాయించింది మాత్రం ఒకే ఒక అసెంబ్లీ సీట్ అని ఆయన అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్న సిఎం అగ్రకులాల్లో ఒకటైన వైశ్యులకు మాత్రం న్యాయం చేయలేకపోతున్నారని ఆయన అన్నారు. హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలో వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని అప్పటి మంత్రులు హరీష్ రావు, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్ హుజురాబాద్ నియోజకవర్గం వైశ్యులకు హామీ ఇచ్చారని ఇప్పటి వరకు ఆ హామీ హామీగానే ఉందని ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు వైశ్యుల అందరి కల అని ఆయన అన్నారు. ఈ వర్గంలోని పేదవారికి నివేషణ స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని వారు ఈ సందర్భంగా కోరారు. ముఖ్యంగా వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు



ఎన్నికల లోపు ఏర్పాటు చేసి వైశ్యులను ఆదుకోవాలని రాజన్న కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు పుల్లూరు శ్రీనివాస్, కమలాపూర్ పట్టణ అధ్యక్షుడు మునీందర్, కమలాపూర్ ఆర్యవైశ్య మండల అధ్యక్షులు భూపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**మల్యాల, ప్రభాత వార్త:**



గత 16 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరాన్ని శుక్రవారం మండల బిజెపి నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణలో ప్రధాన పాత్ర వహిస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని మండల శాఖ బిజెపి అధ్యక్షులు శ్రావణ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మానవహారంగా ఏర్పడి పంచాయతీ కార్మికుల సమ్మె

**వీణవంక, ప్రభాత వార్త:**



పంచాయతీ కార్మికుల పై ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, శుక్రవారానికి కార్మికుల సమ్మె 16వ రోజుకు చేరుకున్న స్పందన లేకపోవడంతో వీణవంక మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మహాంకాళి కొమురయ్య, సదయ్య, వెంకటేష్, కిషన్ రావు, కొమురయ్య, మల్లయ్య, జంపయ్య, కృష్ణ, శంకర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న నక్కవాగు...

**- పలు గ్రామాల నిలిచిపోయిన రాకపోకలు**

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**



జిల్లా వ్యాప్తంగా ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తుండడంతో వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వేములవాడ మండలం హన్మాజీపేట గ్రామంలోని నక్కవాగు భారీ వర్షాల నేపథ్యంలో ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో దాదాపు 10 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వాగు ఉధృతిని దాటకుండా పోలీసులు భారీకేడ్లు ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా నక్కవాగుపై బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా అల్లూరి రాజిరెడ్డి

**మల్యాల, ప్రభాత వార్త:**



మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామానికి చెందిన అల్లూరి రాజిరెడ్డి ని చొప్పదండి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు ముత్యం శంకర్ నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన అల్లూరి రాజిరెడ్డి మాట్లాడుతూ.... తన నియామకానికి సహకరించిన మాజీ ఎంపి కాంగ్రెస్ నాయకులు పొన్నం ప్రభాకర్, నియోజకవర్గ ఇంచార్జి మేడిపల్లి సత్యం, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ముత్యం శంకర్, మండల అధ్యక్షులు ఆనంద రెడ్డి, మాజీ ఎంపిపి ఆదిరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా యువజన కాంగ్రెస్ ఆదేశాలను పాటిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా రాజిరెడ్డి పేర్కొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**శంకరపట్నం, ప్రభాత వార్త:**



మండలంలోని కేశవ పట్నం గ్రామంలో టిఆర్ ఎస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు కత్తెరమల్ల వెంకటి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని శుక్రవారం మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకుని బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మైపాల్, చెరుకు వెంకటేశం, కీసర సంపత్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లిఖార్జున్ కార్గే జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట పట్టణం లోని గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్ కార్గే జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొలుగూరి సదయ్య బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, బుర్ర కుమార్ గౌడ్, పోతిరెడ్డి మల్లయ్య, మడిపల్లి అశోక్, రాచపల్లి రమేష్, సతీష్‌రెడ్డి, రంజిత్ రెడ్డి, బిక్షపతి, పొనగంటి రవి, ముద్దమల్ల రవి, ఏలియా తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## వెంకటేశ్వర మెస్ అండ్ బిర్యాని సెంటర్ ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం చౌరస్తా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన వెంకటేశ్వర మెస్ అండ్ బిర్యానీ సెంటర్ ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు తో కలిసి ప్రారంభించారు. అతిథులుగా హజరైనా నాయకులను శాలువాలతో సన్మానించారు. అదే విధంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కరెంటు ఆఫీస్ వద్ద శ్రీ అమృత తుల్య టీ పాయింట్ ను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ దేశిని స్వప్న కోటి, స్థానిక కౌన్సిలర్ పొనగంటి సారంగం, పాతకాల రమేష్, పొనగంటి రాము, గుల్లి మొగిలి, తిరుపతి రావు, మాజీ ఎంపిటిసి ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపిన పంచాయతీ కార్మికులు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



పంచాయతీ కార్మికులపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వహిస్తుందని దానికి నిరసనగా గ్రామ పంచాయతీ కార్మికులు జమ్మికుంట గాంధీ చౌరస్తాలో మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సంఘాల జేఏసి ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె శుక్రవారానికి 16వ రోజుకు చేరుకుంది. గ్రామపంచాయతీ కార్మికులకు పిఆర్సి ప్రకారం 19500 వేతనం చెల్లించాలని ప్రమాద భీమా సౌకర్యం 10 లక్షల భీమా కల్పిస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎండిగ రవీందర్ రావు, మహిపాల్ రెడ్డి, రాజు, సదయ్య, సతీష్, తిరుపతి, నరేష్, రవి తో పాటు అనేక మంది కార్మికులు పాల్గొన్నారు.

## కిషన్ రెడ్డి అరెస్టుకు నిరసనగా సిఎం దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి శ్రేణులు

**మల్యాల, ప్రభాత వార్త:**



బాట సింగారంలో డబుల్ బెడ్ రూం నిర్మాణ పనులను పరిశీలించేందుకు వెళ్ళిన కేంద్ర సహాయ మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి పర్యటనను అడ్డుకుని అరెస్టు చేయడం పట్ల నిరసిస్తూ శుక్రవారం మల్యాల మండల బిజెపి శ్రేణులు సిఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. నిరుపేదలకు ఇండ్లు కట్టిస్తామని చెప్పిన సిఎం వారికి ఇండ్లను కేటాయించడకుండా కాలయాపన చేస్తూ రాష్ట్ర ప్రజలను ఇదే రీతిన మభ్యపెడుతున్నారని మండల బిజెపి అధ్యక్షులు నేరెళ్ల శ్రావణ్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి వెంకటస్వామి, మండల ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి నిఖిల్, నక్క ఆనందం, రాజు, వేణు, నీలం రవి, గంగాధర్, కుక్కల మధు, అఖిల్, గౌతం పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా 26వ డివిజన్ వెంకటేశ్వర్ల కాలనీ రోడ్డు

**- పట్టించుకోని ఎమ్మెల్యే, మేయర్**

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 26వ డివిజన్ వెంకటేశ్వర్ల కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు సరిగా లేకపోవడంతో వర్షానికి గుంతలు పడిన రోడ్లపై వర్షపు నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, వెంటనే రోడ్డు వేసి సమస్యను పరిష్కరించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ డిమాండ్‌చేశారు. శుక్రవారం ఆయన రోడ్లను పరిశీలించిన మాట్లాడారు. రామగుండం కార్పొరేషన్‌లో అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే రామగుండం ఎమ్మెల్యే, మేయర్ స్థానిక ప్రజలను విస్మరించారని అన్నారు. ఒకసారి 26వ డివిజన్ వెంకటేశ్వర్ల కాలనీ రోడ్లను పరిశీలించాలని డిమాండ్ చేశారు. కాలనీ ప్రజలు బయటికి వెళ్లలేని పరిస్థితిలో ఉన్నారని, పూర్తిగా రోడ్డు బురదమయమవ్వై రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, వెంటనే రోడ్డు వేసి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో



కార్పొరేటర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ నాయకులు వెంకట రమణ, శ్రీను, కాలనీవాసులు కోటగిరి శ్రీనివాస రావు, విక్టర్, కనకయ్య, శ్రీనివాస్, సుజిత్, విజయ్, సదానందం, రాజమౌళి, మోహన్, నర్సింహ మూర్తి, శైలజ, స్వప్న, అన్నపూర్ణ తదితరులున్నారు.

# ప్రమాదాల నియంత్రణకు సింగరేణి తగిన చర్యలు తీసుకోవాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



విద్యుత్ ప్రమాదాల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని భూగర్భ, ఉపరితల గనుల్లో ప్రమాదాల నియంత్రణకు సింగరేణి తగిన చర్యలు చేపట్టాలని ఎలక్ట్రికల్ డిఎంఎస్ బిశ్వనాథ్ బెహెరా సూచించారు. సింగరేణి ఆర్జీ 1 ఇల్లందు క్లబ్‌లో భూగర్భ, ఉపరితల గనుల్లో విద్యుత్‌సరఫరా, నిర్వహణ, భద్రత చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్ ఈ సమీక్షకు అధ్యక్షత వహించారు. ఎలక్ట్రికల్ డిఎంఎస్ బిశ్వనాథ్ బెహెరా ముఖ్య అతిథిగా హాజరు కాగా అతిథులుగా సింగరేణి డైరెక్టర్ జి.వెంకటేశ్వర్ రావు, కార్పొరేట్ రక్షణ జిఎం గురవయ్య, ఇఅండ్ఎం జిఎం ఎస్.నాగేశ్వర్ రావు పాల్గొన్నారు. ముందుగా గని ప్రమాదాలలో మరణించిన వారికి మౌనం పాటించారు. అనంతరం ఎలక్ట్రికల్ డిఎంఎస్ భూగర్భ, ఉపరితల గనులలో విద్యుత్ వలన జరిగే ప్రమాదాలు, వాటి కొరకు తీసుకుంటున్న రక్షణ చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యుత్‌కు సంబంధించిన రక్షణ చర్యలపై తీసుకుంటున్న ప్రమాదాల నియంత్రణ చర్యలపై ప్రధానంగా 6అంశాలు తెలిపారు. ప్రమాదాల నివారణకు చేపడుతున్న రక్షణ చర్యలను వివరించారు. కార్యక్రమంలో రామగుండం రీజియన్ జిఎంలు బానోతు సైదులు, ఎ.మనోహర్, సుధాకర్, జిఎం సేఫ్టీ రామగుండం రీజియన్ ఎస్.సాంబయ్య, ఎస్ఓటుజిఎం రాంమోహన్, ఏరియా రక్షణాధికారి బండి సత్యనారాయణ, ఏజిఎం ఇఅండ్ఎండి రాంమూర్తి, ఇతర అధికారులున్నారు.

# 60 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని 2ఎ మోరీ రహదారి

**- తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖనిలోని 2ఎ మోరీ రహదారి గుండా సింగరేణి కార్మికులు, మంథని, ఇతర గ్రామాలకు వెళ్లే ప్రజలు నిత్యం ప్రయాణం చేస్తుంటారని, వర్షాకాలం వచ్చిందంటే ఈ దారి వద్ద మోరీ నీరు నిండి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, 60 ఏళ్లుగా ఈ రహదారి అభివృద్ధికి నోచుకోవడం లేదని తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం 2ఎ మోరీ వద్ద తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్‌కు ఏటా 100 కోట్ల రూపాయల నిధులు వస్తున్నాయని గొప్పలు చెప్పుకుంటున్న స్థానిక ఎమ్మెల్యే, మేయర్‌లు ఇప్పటి వారి పాలనలో మొత్తం 400 కోట్ల వరకు రావాలని, అసలు ఆ నిధులు వచ్చాయా, ఒక వేళ వస్తే ఎక్కడ ఖర్చు పెట్టారని ప్రశ్నించారు. మంత్రి కెటిఆర్ ఇటీవల గోదావరిఖనిలో పర్యటించిన సందర్భంగా 112 కోట్ల 65 లక్షల రూపాయలు రామగుండం కార్పొరేషన్‌కు కేటాయిస్తామని చెప్పారని, కానీ ఒక్క రూపాయి ఇప్పటికీ విడుదలకాలేదని అన్నారు. 2ఎ మోరీకి పోయే కల్వర్టు మేయర్ డివిజన్ నుంచి వెళ్తుందని, కానీ తన డివిజన్‌లో ఉన్న ఒక కల్వర్టును బాగు చేయించుకోలేకపోతున్నారని, 2ఎ మోరీ సమస్య స్థానిక ఎమ్మెల్యే, మేయర్‌ల అసమర్థతకు నిదర్శనమని అన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని, లేకపోతే కార్పొరేషన్ ముందు ధర్నా చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు అల్లెపు తిరుపతి, బాజా వెంకటేష్, కన్నం భాను చందర్, చెరుకు పైడి, జి.అఖిల్ వర్మ, దీక్షిత్, సాగర్, అఖిల్, రాజేందర్, మహేందర్, పల్లె మహేష్ తదితరులున్నారు.

# ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో ఫేర్వెల్ డే పార్టీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబిఏ విద్యార్థుల ఫేర్వెల్ డే కార్యక్రమం శుక్రవారం జరిగింది. మెనేజ్మెంట్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ గణేష్ మణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంబిఏ విద్యార్థులకు ప్రస్తుత పోటీ యుగంలో ఉజ్వల అవకాశాలున్నాయన్నారు.ఎంబిఏ విద్యార్థుల అభ్యున్నతి కోసం కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి వారి యొక్క కార్యాచరణలో ప్రత్యేక శ్రద్ధ చూపుతూ విద్యార్థులలో వినూత్నమైన ఆలోచనలు కలగజేస్తూ ఉపాధి అవకాశమే లక్ష్యంగా కార్యక్రమాలను రూపొందిస్తూ విద్యార్థులనుప్రస్తుతం ఉన్న అవకాశాలను వినియోగించుకునే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు ఆట పాటలతో ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో ఎఓ సురేష్, మెనేజ్మెంట్ రిప్రజెంటేటివ్ రాజిరెడ్డి, హెచ్ఓడి డాక్టర్ ఆరిఫ్, రాంమోహన్, కౌసల్య, రమేష్, శ్రీలత, సాయి, శ్రావణి, ఎంబిఏ విభాగ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ముస్లిం నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను పట్టణానికి చెందిన ముస్లిం నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పుష్పగుచ్ఛం అందించి, అభినందించారు. ఇందులో మౌలానా, లైఖుల్లా సాహెబ్ ఖాస్మీ, ముఫ్తి ఇస్తెకామ్ ఖాస్మీ, ముఫ్తి ఇంతియాజ్ ఖాన్, ముఫ్తి షఫీక్, అసదీ, మౌల్వా సదయ్యత్, తౌసిఫ్ అహ్మద్ అసదీ, హాఫీజ్ మహ్మద్ ఖాజా పాషా, జుబేర్, మహ్మద్ ఫైజాన్, సయ్యద్ అబ్బు, సయ్యద్ ఇమ్రాన్, మొహమ్మద్ తదితరులున్నారు.




## రామయ్యపల్లె పీరీలను దర్శించుకున్న ఎమ్మెల్యే దుద్దిళ్ళ

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం రామయ్యపల్లె గ్రామంలోని మసీదులో మొహర్రం ప్రారంభ వేడుకల్లో భాగంగా పీరీలను దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీధర్ బాబు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా హిందూ ముస్లింలు కలిసి ఎంతో సంతోషంగా జరుపుకునే మొహర్రం పండగా మతసామరస్యాన్ని తెలియజేస్తుంది అన్నారు.హిందూ ముస్లింలు ఐక్యతతో కలిసి మెలిసి మొహర్రం వేడుకలల్లో పాల్గొనాలని ఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడు సంతోషంగా ఉండాలని ఆ అల్లాను ప్రార్థిస్తూ ఈ ప్రాంత ప్రజలు కులమతాలకతీతంగా కలిసికట్టుగా ఉండాలని అల్లాను ప్రార్థించానని పేర్కొన్నారు.వారి వెంట సర్పంచ్ దేవునూరి రజిత శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు తోట చంద్రయ్య,బర్ల శ్రీనివాస్,ఆరెల్లి శ్రీనివాస్,ముత్యాల శ్రీనివాస్,తీగల సమ్మయ్య.కాటం సత్యం,కన్నూరి రాజేశం,సది నిర్వాహకులు కొండపర్తి సతీష్,గట్టయ్య,నరసయ్య.శ్రీకాంత్,సూర్య,రాకేష్ పాల్గొన్నారు.

## గోదావరి పరివాహక ప్రాంతాల్లో బ్యాక్ వాటర్ సమస్య లేకుండా చూడండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద నీరు చేరడం, ఎల్లంపల్లి ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి వేస్తున్న నేపథ్యంలో గోదావరి పరివాహక ప్రాంతాల్లో బ్యాక్ వాటర్ సమస్య లేకుండా చూడాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఇరిగేషన్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ గేట్లు ఎత్తివేస్తున్న నేపథ్యంలో గోదావరి నదికి అధిక మొత్తంలో వరద నీరు చేరడం జరుగుతుందని, గత సంవత్సరం బ్యాక్ వాటర్ కారణంగా గోదావరిఖని పట్టణం సప్తగిరి కాలనీ వరద నీటిలో మునిగి ఇబ్బందులువద్దారని తెలిపారు. గోదావరి నది పరిసర ప్రాంతాలు బ్యాక్ వాటర్ సమస్య తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

## చిరు వ్యాపారులకు రెయిన్ కోట్లపంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరి అర్బన్ బ్యాంక్ గోదావరిఖని బ్రాంచ్ మెనేజర్ వంగల బలరాంరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని చిరు వ్యాపారులకు రెయిన్ కోట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి అర్బన్ బ్యాంక్ 10వ వార్షికోత్సవం సందర్భంగా రెయిన్ కోట్లను పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. చిన్న వ్యాపారస్తులకు ఎంతో మేలు జరిగే రుణాలను అందిస్తున్నామని, ఇలాంటి కార్యక్రమాలు మెనేజ్మెంట్ ద్వారా చేయడం గొప్ప విషయమని అన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు రాంరెడ్డి, సిద్ధం శ్రీధర్, రాకేష్ తదితరులున్నారు.

## హజ్‌యాత్ర పూర్తి చేసుకున్న జామా మసీద్ అబిద్ అలీకి సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన జమా మసీద్ కమిటి అధ్యక్షులు అబిద్ అలీ అతని కుమారుడు షఫకత్ అలీ హజ్‌యాత్ర ముగించుకుని మక్కా మదీనను దర్శనం చేసుకుని తిరిగి వచ్చిన సందర్భంగా వారిని మైనార్టీ మండల అధ్యక్షులు ఎండి జహిరోద్దిన్, జామా మసీద్ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జామా మసీద్ ప్రధాన కార్యదర్శి ఖాజా అలీ, మాజీ అధ్యక్షులు గౌసోద్దిన్, ఎండి నజీర్, యూసఫ్ ఆలీ, జహిరోద్దిన్, అనీఫ్, బదురోద్దిన్, వాజీద్, సాజిద్, హిమమ్ అలీ, ఆసిఫ్, వాలికాన్, జామా మసీద్, హిమమ్, థారిక్, తదితరులు పాల్గొన్నారు.

## రీజినల్ స్పోర్ట్స్ మీట్‌లో కేవి విద్యార్థుల ప్రతిభ

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని కేంద్రియ విద్యాలయం కరీంనగర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రీజినల్ స్పోర్ట్స్ మీట్‌లో ప్రతిభ చాటారు.హైదరాబాద్‌లో నిర్వహించిన పోటీల్లో కరీంనగర్ కేంద్రియ విద్యాలయానికి చెందిన 5గురు విద్యార్థులు పతకాలు సాధించారని ప్రిన్సిపాల్ శేషసాయి తెలిపారు.అండర్17 అథ్లెటిక్స్‌లో తానాజీ సిల్వర్,బ్రాంజ్ మెడల్,రిమ్‌షా 2 కాంస్య,ఒక వెండి పతకం,మనిదీప్ ఒక కాంస్యపతకం సాదించారు.చెస్‌లో పవన్ కాంస్య పతకం సాధించాడు.స్కేటింగ్‌లో విశ్రుద్ వెండి,కాంస్యపతకాలు సాదించినట్లు తెలిపారు.పాఠశాలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీఈటీ ప్రియాంక,విద్యార్థులను ప్రిన్సిపాల్ అబినందించారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా శుక్రవారం ఉదయం పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి వద్ద గల జాతీయ రహదారిపై వివిధ వార్డుల్లో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి, మున్సిపల్ కమీషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి, వార్డు కౌన్సెలర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత రెండు రోజుల నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పెద్దపల్లి పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శిథిలావస్థలో ఉన్నటువంటి ఇండ్లలో ఉన్న ఇంటి యాజమానులకు ఇది వరకే ఖాళీ చేయాల్సిందిగా నోటీసులు జారీ చేశామన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే ఫోన్ నెంబర్ 9988556162ను సంప్రదించాలని అన్నారు. కార్యక్రమంలో కౌన్సెలర్లు గాదె మాధవి,సరేష్ బాబు, షాహీదా సబీర్ ఖాన్, కొలిపాక శ్రీనివాస్, బూతగడ్డ సంపత్, మున్సిపల్ మెనేజర్ శివ ప్రసాద్, టౌన్ ప్లానింగ్ అధికారి అభినవ్, ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ, పెద్దపల్లి ఎస్ఐ మహేందర్ యాదవ్, జూనియర్ అసిస్టెంట్ ఆరెపల్లి సురేందర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రాంమోహన్ రెడ్డి, సదానందం, మున్సిపల్ సిబ్బంది సతీష్, శంకర్, భూమేష్, వెంకటేష్ తదితరులున్నారు.

## వర్షాలు పడుతున్నందున అందరూ అప్రమత్తంగా ఉండాలి

**- గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ స్తంభాలు పడిపోయిన, విద్యుత్ లైన్లకు దూరంగా ఉండాలని కోరారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, నీటి ప్రవాహంతో ఉన్న కాలువలు, కల్వర్టులు దాటే ప్రయత్నం చేయవద్దని, చెట్ల కింద, పాత గోడల పక్కన ఉండవద్దని, కొత్తదారిలో వెళ్లకుండా ఎప్పుడూ వెళ్లేదారిని మాత్రమే ఉపయోగించాలని, చిన్న పిల్లలు ఆడుకోవాలని, వర్షపు నీటికి, వరద నీటికి సమపంలో వెళ్లకుండా తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలని అన్నారు. వాహనదారులు బయటకు వెళ్లే క్రమంలో వర్షానికి వాహనాలు స్లిప్ అయ్యే అవకాశం ఉంటుందని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే సిఐ సెల్ నెంబర్ 8712656520 లేదా 100కు డయల్ చేసి సమాచారం అందించాలని కోరారు.

## చెరువులు నింపాలని ఎమ్మెల్యేకు వినతి

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో చెరువులన్ని ఎండిపోయాయని తక్షణమే నీటిని నింపాలని గుమ్లాపూర్ జలసాదన కమిటి ఆధ్వర్యంలో 200 మంది రైతులు బూర్గుపల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. వారం రోజుల వ్యవధిలో తమ చెరువులు నింపడానికి అవసరమయ్యే మోటర్ పంపు,పైపులు అవసరమయ్యే సామాగ్రిని సమకూర్చాలని కోరారు. లేని పక్షంలో నిరసన కార్యక్రమ చెపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు నాగిరెడ్డిపూర్‌లో బిల్డింగ్‌లు ధ్వంసం

### ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండలంలోని నాగిరెడ్డిపూర్ గ్రామంలో గురువారం కురిసిన బారీ వర్షానికి ఒ బిల్డింగ్ ధ్వంసం అయిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పురుషోత్తం దేవయ్య బిల్డింగ్ బారీ వర్షంలో పిడుగు పడి ధ్వంసం అయింది. ఇంటిపై భాగంలో గోడలు పగుల్లు తిన్నాయి. కరెంటు సరఫరా వైర్లు కాలిపోయి ఇంట్లో ఉన్న వస్తువులు, ఫ్రిడ్జ్ కూలర్, తదితర వస్తువులు కాలిపోయి ఉంటాయని దాదాపుగా లక్ష యాబై వేల నష్టం జరిగినట్లు తెలిపారు. కాగా పక్కనే ఉన్న బొంగాని శ్రీనివాస్ బిల్డింగ్ సైతం పాక్షికంగా దెబ్బతిన్నది.

**- స్పందించని అధికారులు**

విద్యుత్ సరఫరా నిలిచిపోయి ఇబ్బందులు పడుతున్నామని ఉదయం సమాచారం ఇచ్చిన అధికారులు స్పందించకపోవడంపై అవేదన వ్యక్తం చేశారు. పురుషోత్తం దేవయ్యప్రస్తుతం మార్కెట్ కమిటి డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. ఒద్యారం, గట్టుబుత్కూర్ గ్రామాలలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఇండ్లు కూలిపోయాయి. జరిగిన నష్టానికి అధికారులు అంచనా వేయాలని కోరుతున్నారు.

## సర్వాయిపాపన్న విగ్రహ ఏర్పాటుకు విరాళం



రామడుగు ప్రభాతవార్త:

బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని గోపాల్‌రావుపేట గ్రామంలో గౌడ సంఘం సభ్యులు ఏర్పాటు చేస్తున్న క్రమంలో వెలిచాల గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండపెల్లి యాదగిరి తనవంతు విరాళంగా పదివేల రూపాయలను శుక్రవారం సంఘ సభ్యులకు అందజేశారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలిలో ఏర్పాటు చేస్తున్న సర్వాయి పాపన్న విగ్రహానికి ప్రతి ఒక్కరూ తమవంతు సహాయ సహకారాలు అందించాలని సంఘ సభ్యులు కోరారు. ఈకార్యక్రమంలోగౌడ సంఘ అధ్యక్షులు కొండ వెంకటయ్య గౌడ్, ఉపాధ్యక్షులు సుద్దాల మల్లేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి కాసరపు బుచ్చిరాములు గౌడ్, బుర్ర గంగయ్య గౌడ్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం

చొప్పదండి ప్రభాతవార్త:



ఎలిగేడు మండల పరిదిలోని సుల్తానపూర్‌గ్రామానికి చెందిన కీర్తి శరణ్య నీటిలో రాష్ట్ర స్థాయిలో 979 ర్యాంకు సాధించగా వారు నిరుపేదలు కావడంతో పలువురు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మేరకు పదివేల ఆర్థిక సహాయాన్ని హెల్ప్ ది నీడ్ సభ్యులు చకిలం తేజగుప్తా నగదును అందజేసి భవిష్యత్తులో మరికొంత ఆర్థిక సహాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగిరి సాయి, గణేష్, చల్లా అనూష్, గంగు సంపత్, ఎముండ్ల రాకేష్. చాణిక్య, తరుణ్, బొడిగే శ్రీకాంత్, గుంటి రాజు, అచ్యుత్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వై ఉపాధ్యాక్షులుగా భక్తు కుమార్

చొప్పదండి ప్రభాతవార్త:




బిఆర్ఎస్‌వై చొప్పదండి నియోజక వర్గ ఉపాధ్యాక్షులుగా మండల పరిధిలోని కాట్నపల్లి అనుబంద గ్రామమైన మల్లన్నపల్లి గ్రామానికి చెందిన భక్తు విజయ్‌కుమార్ నియామకం అయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ యువతను బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి కృషి చేస్తానని తెలిపారు. ఈసందర్భంగా తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## రైతుల అభ్యున్నతే కెసిఆర్ లక్ష్యం

చొప్పదండి ప్రభాతవార్త:




రైతులను అన్ని రంగాలలో అభివృద్ది పరచాలనే లక్ష్యం కెసిఆర్‌దని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతుబీమా, రైతుబంధు, అందించి ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్, సర్పంచ్ చిలుక లింగయ్య, మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, రైతు సమన్వయ సమితి సభ్యులు గుడిపాటి వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అయ్యప్ప ఆలయంలో అన్నదానం

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర, అయ్యప్ప ఆలయంలో నేడు అన్నదానాన్ని నిర్వహిస్తున్నట్లు విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ జిల్లా బిఆర్ఎస్ నాయకులు బైరం పద్మయ్య తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘంబోర్డు ఉపాధ్యాక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ జన్మదినం సందర్భంగా ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి మధ్యాహ్నం అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. పలువురు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించి మణికంఠుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

# మహిళా కాంగ్రెస్ అధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

మిర్యాలగూడ క్రైం, జూలై 21 ప్రభాతవార్త

మణిపూర్ అమానుష ఘటనను నిరసిస్తూ శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నిరసన చేపట్టి ప్రధాని మోడి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జి.మాధవి మాట్లాడుతూ యావత్ భారతావని సిగ్గుతో తల దించుకోవాల్సిన సంఘటన మణిపూర్‌లో చోటు చేసుకుందని, రెండు నెలలుగా రాష్ట్రంలో మారణహోమం జరుగుతున్నప్పటికీ ఆ రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఈ అమానుష ఘటనలకు పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం రాజీవ్‌చౌక్ వద్ద ప్రధాని మోడి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ



కార్యక్రమంలో నారాయణమ్మ, సరస్వతి, స్వరాజ్యలక్ష్మి, భాగ్య, సుజాత, పద్మ, లలిత, జాను తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలని..మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి మంత్రికి వినతి

మిర్యాలగూడ రూరల్, జూలై 21 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించి వెంటనే సమ్మెను విరమింపజేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రధానకార్యదర్శి పాలడుగు భాస్కర్‌తో కలిసి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలలో సుమారు 50వేల మంది సిబ్బంది పనిచేస్తున్నారని, వారంతా ఎస్‌సి,ఎస్‌టి బలహీన వర్గాలకు చెందిన వారని, తమ ఆరోగ్యాలను లెక్క చేయకుండా గ్రామాలను శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నారన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది



అందరిని పర్మినెంట్ చేయాలన్నారు. పంచాయతీ సిబ్బంది యూనియన్‌తో చర్చలు జరిపి పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ఓటరు జాబితా పారదర్శకంగా రూపొందించాలి

## ....తహసీల్దార్ ప్రమీల

త్రిపురారం,21జూలై,ప్రభాతవార్త:

భారత ఎన్నికల కమీషన్ మార్గ నిర్దేశాలకు అనుగుణంగా ఓటరు జాబితాను ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా తుది జాబితాను రూపొందించాలని తహసీల్దార్ కెసి ప్రమీల అన్నారు. స్థానిక కంపసాగర్ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం ఓటరు జాబితా రూపకల్పనపై సూపర్వైజర్లు,బూత్‌స్థాయి అధికారులకు శ్రీనివాస్ ఆధ్వర్యంలోని బృందం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీలో పాటించవలసిన విధి విధానాలను ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల సహకారంతో సంబంధిత బిఎల్ఓలు ఇంటింటికి తిరిగి అర్హులైన ఓటర్లను ఫారం 6ద్వారా ఓటర్లుగా నమోదు అయ్యేలా చూడటంతోపాటు ,శాశ్వత వలసవాసులు, చనిపోయిన వారి పేర్లను గ్రామ సభలద్వారా తొలగించడంతోపాటు ఇంటి నెంబర్లు సవరించడం, కుటుంబ సభ్యులంతా ఒకే పోలింగ్ కేంద్రంలో నమోదు అయ్యేలా చూడాలన్నారు.




మండలంలోని 48 పోలింగ్ కేంద్రాలలోని ఓటరు నమోదు పర్యవేక్షణ ఐదుగురు సూపర్వైజర్లు పర్యవేక్షిస్తారని అన్నారు.బిఎల్‌వోలు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు గాదె సైదులు,జరీనా ఫాతిమా, గుండెబోయిన సైదులుయాదవ్, వంగూరు యూన్సీ,పిట్టల నర్సింహ, బూత్ స్థాయి అధికారులు,తదితరులు ఉన్నారు.

## సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలి

మిర్యాలగూడ క్రైం, జూలై 21 ప్రభాతవార్త

సంక్షేమ హాస్టళ్లన్నింటిలో మౌలిక వసతులు కల్పించాలని టిఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ సైదులు డిమాండ్ చేశారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎస్‌సి,ఎస్‌టి, బిసి హాస్టళ్లను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచి దుస్తులు, నోట్స్ అందించి మెనూ అమలు చేసి మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నూకపంగ కాశయ్య, రూపావత్ రమేష్‌నాయక్ నవీన్, సంపత్, సందీప్, రఘు, హరిబాబునాయక్, రాజేష్, నవీన్‌నాయక్, చందు, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత సమాజాభివృద్ధికి కృషి చేయాలి: జిల్లా కో-ఆర్డినేటర్ కోటయ్యయాదవ్

మిర్యాలగూడ క్రైం, జూలై 21 ప్రభాతవార్త

యువత పోటీ పరీక్షల్లో విజయం సాధించడంతో పాటు తనతో ఉన్నా సమాజాభివృద్ధికి తోడ్పాడాలని కస్తూరి ఫౌండేషన్ జిల్లా కో-ఆర్డినేటర్ గుడిపాటి కోటయ్యయాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ వాయువుల, సమానత్వపు సాధికారిక ఫలాలను ముందు తరాలకు అందించడానికి యువత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, పోలేబోయిన జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను నాటుదాం సంరక్షించుకుందాం

త్రిపురారం,21జూలై,ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటుదాం, నాటిన మొక్కలను సంరక్షించుకుందాం అని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు.హరితహా రంలో భాగంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోఎంపిడివో అలివేలు మంగమ్మతో కలిసి మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయ,పాఠశాలల ఆవరణలు,ఖాళీ ప్రదేశాలలో చెరువు,కాలువగట్లు తదితర ప్రదేశాలలో మొక్కలను నాటాలని,నాటిన మొక్కలను వ్యక్తిగతంగా దత్తత తీసుకుని సంరక్షించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపివో దూపాటి భిక్షంరాజు,ఈసి కిరణ్,సీనియర్ అసిస్టెంట్ తోటి శ్రీనివాస్,ఫీల్డ్ అసిస్టెంట్ వెంకన్న,తదితరులు ఉన్నారు.

## రేపు అంబేద్కర్ విగ్రహావిష్కరణ

మిర్యాలగూడ రూరల్, జూలై 21 ప్రభాతవార్త

ఈనెల 23న మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డిగూడెం గ్రామంలో చేపట్టిన అంబేద్కర్, జగ్జీవన్‌రామ్‌ల విగ్రహ ఆవిష్కరణ విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మంద శివ, కిరణ్‌లు కోరారు. శుక్రవారం కరపత్రాలు ఆవిష్కరించిన వారు మాట్లాడుతూ వెనుకబడిన కులాల అభ్యున్నతికి మార్గదర్శనం చేసిన మహనీయుల విగ్రహాలను మంద కృష్ణ చేతులమీదుగా ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. దళితులు, విద్యావంతులు, మేధావులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీని పూర్తిగా కట్టడి చేయాలి

మిర్యాలగూడ రూరల్, జూలై 21 ప్రభాతవార్త



రైతు వ్యతిరేక విధానాలు ప్రకటిస్తున్న కాంగ్రెస్ పార్టీని పూర్తిగా కట్టడి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు మిర్యాలగూడ పట్టణం ఎంపిడిఓ కార్యాలయంలోని రైతు వేదిక వద్ద మూడు పంటలు బిఆర్ఎస్ నినాదం-మూడు గంటల కరెంట్ కాంగ్రెస్ విధానం పేరుతో ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడుగంటల విద్యుత్ చాలన్న కాంగ్రెస్ విధానాన్ని ప్రజలకు వివరించాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, చిట్టిబాబునాయక్, ఏడుకొండలు, పులి జగదీష్, శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు దాములూరి రంగారావు, భూణావత్ కళమ్మసైదయ్యనాయక్, దుండిగల యాదమ్మశ్రీనివాస్, డైరెక్టర్ యాదగిరి, బిక్షానాయక్‌తో పాటు ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, గ్రామపార్టీ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు ఇండ్లలో చోరీ..నగదు బంగారం అపహరణ

మిర్యాలగూడ క్రైం, జూలై 21 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో గురువారం రాత్రి నాలుగు ఇళ్లలో చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..భాగ్యనగర్‌కాలనీలోని భాస్కర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, గంగాధర్, సైదులు వ్యక్తి గత పనులపై వేరే ఊరికి వెళ్లగా వారి ఇళ్లలో దొంగతనం జరగ్గా ఆరు తులాల బంగారం,400 గ్రాముల వెండి, రెండు లక్షల 60వేల నగదుతో పాటు 50వేల విలువైన డాలర్స్ దొంగిలించినట్లు గుర్తించారు. చోరీ జరిగిన ఇండ్లను శుక్రవారం మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి పరిశీలించగా, వేలిముద్రలను క్లూస్‌టీమ్ సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తిరుమలగిరి 21 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో గత 16 రోజులుగా కార్మికులు చేస్తున్న సమ్మెలో పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయతీ సిబ్బంది 16 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లు సీనియార్టీ ప్రకారం పర్మినెంట్ చేయాలని కోరారు. గ్రామాలలో మల మూత్రాలను, కుక్కలు, పందులు చనిపోతే దుర్వాసన వెదజల్లుతున్న శుభ్రం చేసే వాళ్లే గ్రామపంచాయతీ సిబ్బంది అన్నారు. కరోనా సమయంలో దేవాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలకు తాళం వేసిన



గ్రామపంచాయతీ సిబ్బంది మాత్రం కరోనాను లెక్క చేయకుండా ప్రాణాలు పణంగా పెట్టి ప్రజల మధ్య ఉండి సేవలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బక్కయ్య, నాగయ్య, శోభ, ప్రభ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

జాజిరెడ్డిగూడెం 21 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని ఎంపిపి మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో మన ఊరు మన బడి పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమం కింద నిధులు మంజూరు చేసి పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, ఎంపిఓ సందీప్‌కుమార్, సర్పంచ్ రామావత్ పీరమ్మ, కో ఆప్షన్ మెంబర్ హమీద్, ఏఈ అశోక్, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, ప్రధానోపాధ్యాయులు



ధర్మయ్య, విద్యా కమిటీ చైర్మెన్ సైదులు, గ్రామశాఖ అధ్యక్షుడు వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ శేఖర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సైదులు, లక్ష్మీకాంతరెడ్డి, మురళి, భీముడు, పాండు, వెంకన్న, సాంస్కృతిక కళాకారుడు మేడిపల్లి వేణు, మహేష్, సురేష్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలి

ఆలేరు, జూలై 21, ప్రభాతవార్త:

మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి గ్యాంగ్ రేప్ చేసిన దోషులను వెంటనే శిక్షించాలని యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సంఘటన చాలా దిగ్భ్రాంతికి గురిచేసింది. మణిపూర్‌లో ఇద్దరు మహిళలు నగ్నంగా ఊరేగించి గ్యాంగ్ రేప్ చేసిన సంఘటనపై దేశవ్యాప్తంగా విమర్శల వర్షం కురుస్తుంది. దళిత సంఘాలు మహిళ సంఘాలు ఈ సంఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అందరూ చూస్తుండగా ఊరేగించడం చుట్టుపక్కల వారు చూస్తూ ఉండడం చాలా సిగ్గుచేటు. ఈ ఘటన మన సమాజానికి మచ్చ దేశంలో మహిళల గౌరవానికి భద్రత ఎక్కడిది రెండు నెలలుగా మణిపూర్‌లో జరుగుతున్న సంఘటనకు ప్రభుత్వం ఎందుకు స్పందించట్లేదు. పార్లమెంట్ దద్దరిల్లేల విపక్షాలు మణిపూర్ సంఘటన చోటు చేసుకుంటున్న పరిణామాలపై మోడీ ప్రభుత్వాన్ని నిల తీయం జరిగింది. ఈ సంఘటన జరిగి 79 రోజులు



అయినా ప్రధానమంత్రికి చీమకుట్టినట్లుగా లేదు. మణిపూర్‌లో మహిళలపై జరిగిన దారుణమైన సంఘటనను సిగ్గుతో అవమానంతో పరువుతో తీవ్ర నిరాశతో తలదించుకోవాలి. మణిపూర్‌లో ఆదివాసి మహిళలకు వెంటనే న్యాయం చేయాలి. ఆ పోకిరీలకు కేంద్ర ప్రభుత్వం రక్షణ కల్పించడం ఎందుకూ అధికార దాహంతో వ్యవహరించడం క్షమించరానిది. ఈ సంఘటనపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్య తీసుకోవాలని పద్మ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ మండల టౌన్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర పోరాట శీలి వడ్డేమాన్ శ్రీనివాస్: ఎంపి ఎగ్బల్



ఆలేరు, జూలై 21, ప్రభాతవార్త:

నిత్య పోరాటశీలి కామ్రేడ్ వడ్డేమాన్ శ్రీనివాస్ సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంపి ఏగ్బాల్ సీపీఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్‌లు అన్నారు. స్థానిక పట్టణ కేంద్రంలో ఏసిరెడ్డి భవన్‌లో మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డేమాన్ నిరంతరం పోరాట శీలిగా జీవించారని అతను ఎప్పుడూ పేదల పక్షపాతిగా వ్యవహరించే వారని వృత్తిదారులకు ఏ సమస్య వచ్చినా ఆ సమస్య పరిష్కారం కోసం ఆయన ముందుండే వారని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ మోరిగాడి చంద్రశేఖర్, సీఐటీయు పట్టణ కన్వీనర్ మోరిగాడి రమేష్, రైతు సంఘం మండల కార్యదర్శి సుదగాని సత్యరాజయ్య, సీఐటీయు నాయకులు వడ్డేమాన్ విప్లవ్, భువనగిరి గణేస్, మోరిగాడి అశోక్, అంజయ్య, కటకం సుదర్శన్, మైలారం రమేష్, గజ్జల నరసింహులు, గనగాని రాజు, ఎర్ర రాజు, దండు నాగరాజు, ఎండి మతీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ఆలేరు, జూలై 21, ప్రభాతవార్త:



ఆలేరు పురపాలక సంఘం కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అధ్యక్షతన, సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు రానున్న రెండు రోజుల్లో వాతావరణ శాఖ భార్య వర్షాలు ఉన్న నేపథ్యంలో అధికారులు ప్రజలు అప్రత్తంగా ఉండాలని కోరారు. ప్రజలు ఇండ్ల నుండి బయటికి రాకుండా సమన్వయం పాటిస్తూ అంటు వ్యాధులకు ప్రజలు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. అంతేకాకుండా ఇతర అంశాలపై కౌన్సిలర్లతో చర్చించి ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ పి. చక్రపాణి, వైస్ చైర్మన్ మొరిగాడి మాదవి, కౌన్సిలర్ బేతి రాములు, రాయపురం నర్సింహులు, కందుల శ్రీకాంత్, సంగు భూపతి, కోఆప్షన్ మెంబర్ సీసా రాజేష్, అధికారులు ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట డిపో నుండి అరుణాచలంకు ప్రత్యేక బస్సులు

సూర్యాపేట కల్చరల్, జూలై 21 ప్రభాతవార్త

తమిళనాడులోని అరుణాచలేశ్వరుని గిరి ప్రదర్శన చేయాలనుకునే భక్తుల సౌకర్యార్థం ప్రతి పౌర్ణమికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని టిఎస్ఆర్టిసి నిర్ణయించింది. రానున్న పౌర్ణమిని పురస్కరించుకుని జూలై 31న ఉదయం 7 గంటలకు స్థానిక కొత్త బస్టాండ్ నుండి సూపర్ లగ్జరీ బస్సు బయలు దేరుతుందని డిపో మేనేజర్ సురేందర్ తెలిపారు. మొదటగా కాణిపాకంలో గణనాథుని దర్శనం అనంతరం అదే రోజు రాత్రి 11 గంటలకు అరుణచాలంకు బస్ చేరుతుందని తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున గిరి ప్రదర్శన, మధ్యాహ్నం తిరువనా స్వమలై నవ శివలింగాల దర్శనం ఉ ంటుందన్నారు. అనంతరం గోల్డెన్ టెంపుల్ చేరుకుని అక్కడ దర్శనానంతరం రాత్రి 7 గంటల సమయంలో తిరుగు ప్రయాణమై మరుసటి రోజు(ఆగస్టు 2) బుధవారం ఉదయం 9 గంటలకు సూర్యాపేటకు చేరుకోనున్నట్లు తెలిపారు. టిక్కెట్ ధర ఒక్కరికి రూ. 3500గా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇక నుండి ప్రతి పౌర్ణమికి అరుణచాల గిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్ సర్వీస్ నడుపుతున్నట్లు తెలిపారు. పౌర్ణమికి పది రోజుల ముందు ఆన్‌లైన్‌లో టిక్కెట్లు బుక్ చేసుకోవాలన్నారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి

తుంగతుర్తి 21 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా కో ఆర్డినేటర్ వేముల నరేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఏనెకుంట తండాలో కళా బృందంచే పరిసరాల పరిశుభ్రతపై పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వానకాలంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని ఈగలు, దోమలు వాలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంచి నీటిని మరిగించి తాగాలని ఏ పూటకు ఆ పూట వేడిగా వండుకొని ఆహారం మాత్రమే తీసుకోవాలని, వాన చినుకును ఒడిసి పట్టి ఇంకుడుగుంతలోకి ఇంకేటట్లు చేయాలన్నారు. తడి చెత్త, పొడి చెత్తను గ్రామపంచాయతీ ట్రాక్టర్‌లోనే వేయాలన్నారు. వానాకాలం జబ్బులకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు భిక్షపతి, శ్రవణ్, శంకర్, సాయి, సుధాకర్, పల్స నిర్మల, స్రవంతి, రాధ, ప్రియదర్శిని, ఇందిరా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి పట్టాలు మంజూరు చేయాలి

నాగారం 21 ప్రభాతవార్త

మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ప్రభుత్వం పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం కొనుగోలు చేసిన భూమిని పంపిణీ చేసి పట్టాలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కడియం కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ 23 ఏళ్ల క్రితం ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసేందుకు సర్వే నెం.9లో 6 ఎకరాల ఇండ్ల స్థలాన్ని కొనుగోలు చేసి నేటికి ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన స్థలంలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు వ్యకాస నాయకులు కండె భిక్షం, పుల్లయ్య, పరందాములు, పద్మ, మహేశ్వరి, లక్ష్మి, శ్రీను, సిఐటియు మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాము, మహేందర్, సోమక్క తదితరులు ఉన్నారు.

## డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

ఆలేరు, జూలై 21, ప్రభాతవార్త:

ఆలేరు మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు ఉన్న మెయిన్ రోడ్‌పై డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం బీజేపీ వార్డు కౌన్సిలర్ సంగు భూపతి కమిషనర్ చక్రపాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెయిన్ రోడ్డులోని హమాలీ యూనియన్ అడ్డా నుండి బస్టాండ్ ముందు ఉన్నటువంటి డ్రైనేజ్‌లో నీల్లు కలిసేలా డ్రైనేజ్ నిర్మించాలని చిన్నపాటి వర్షానికి చిన్నపాటి వర్షానికే నీరు రోడ్డుపై ఏరులై పారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య స్పందించాలని కోరారు.

# గోదావరి ముంపు గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేయాలి

## - పార్వతి బ్యారేజీ నీటి విడుదలను పరిశీలించిన ఎమ్మెల్యే

మంథని - ప్రభాతవార్త

గోదావరినది పరివాహక ప్రాంతాల గ్రామాల ప్రజలను అధికారులు ఎప ్పటికప్పుడు అప్రమత్తంగా ఉంచేవిధంగా చర్యలు తీసుకోవాలని బ్యాక్‌వాటర్ మూలంగా రైతులు, ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ప్రాజెక్టు అధికారులు చర్యలు తీసుకోవాలని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు తెలిపారు. శుక్రవారం మంథని మండలం సిరిపురం వద్ద పార్వతిబ్యారేజీ వరదగేట్లను ప్రాజెక్టు అధికారులు ఎత్తి నీటిని కిందకు విడుదల చేసే ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాజెక్టు ఈఈ, డిఈ, ఏఈలతో మాట్లాడుతూ కాళేశ్వరం బ్యాక్‌వాటర్‌తో మంథని ప్రాంత ప్రజలు చాలా నష్టపోతున్నారని ప్రాజెక్టు అధికారులు బ్యాక్‌వాటర్‌తో ప్రజలు ముఖ్యంగా రైతులు ఇబ ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రాజెక్టు గేట్లు ఎత్తుతున్న సమయంలో ముందస్తుగా పరివాహక గ్రామాల ప్రజలకు సమాచారం అందించి వారిని అప్రమత్తం చేయాలన్నారు. తీర ప్రాంత ప్రజలు నష్టపోకుండా తగిన చర్యలను అధికారులు తీసుకోవాలన్నారు. కడెం ప్రాజెక్టు నుండి లక్షక్యూసెక్కుల నీరు శ్రీపాద ఎల్లంపెల్లికి రాళ్లవాగు నుండి సుందిళ్లబ్యారేజీకి చేరుతుండటంతో ప్రాజెక్టు గేట్లు ఎత్తే సమయంలో అదికారులు అన్నిరకాల జాగ్రత్తలు పాటించాలన్నారు. అదేవిధంగా మంథని



నియోజకవర్గంలోని గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలు అప్రమత్తంతో ఉండాలని, అర్‌అండ్‌బి పంచాయితీరాజ్ అధికారులు రోడ్డు, కుంటలు ప్రమాదకర పరిస్థితిలో ఉన్నవాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా వర్షాలతో సీజనల్ వ్యాదులు ప్రబలే అవకాశాలు ఉన్నాయని అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అన్ని గ్రామాల్లో అధికారులు బ్లీచింగ్ చేయాలన్నారు. ప్రజలు విద్యుత్ స్థంబాలకు దూరంగా ఉండాలని శిథిలావస్థల నివాసాల్లో ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. ఆయన వెంట జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, నాయకులు ఆజీంఖాన్, సెగ్గెం రాజేశ్,, ఎరుకల ప్రవీణ్, పేరవేన లింగయ్యయాదవ్, ఆరెల్లి కిరణ్‌గౌడ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం

## బిఆర్ఎస్ పాలనపై విసిగిపోయిన రాష్ట్ర ప్రజలు

మంథని - ప్రభాతవార్త

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే న్నే అన్ని వర్గాల ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని బిఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రజలు పూర్తిగా విసిగి పోయారని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని విలోచవరం గ్రామపంచాయతీ నుండి మాజీ ఉపసర్పంచ్ కొరవేన రవి ఆధ్వర్యంలో 30మంది బిఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువాకప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈస దర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనతో ప్రజలు అన్నివిధాలుగా విసిగిపోయారని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీమెజార్టీతో గెలిపించుకోవటానికి ప్రజలు సిద్దంగా ఉన్నారనని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసినను ఒక్క ఎకరానికి సాగునీటిని ప్రభుత్వం అందించలేక పోయిందన్నారు. ప్రాజెక్టు ముంపుతో ఉన్న వ్యవసాయ భూమి వ్యవసాయం చేసుకోలేని పరిస్థితిలో ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి



రాగానే ఈప్రాంతంలో లిఫ్టులు ఏర్పాటు చేసి రైతులకు పుష్కలంగా సాగునీరు అందించే కార్యక్రమం చేపట్టుతామన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో విలోచవరం గ్రామానికి చెందిన మీసాల రాజు, సంతోష్, ఆర్ఎంపి డాక్టర్ బాస్కర్, నరెడ్ల సంతోష్, రాగం శ్రీను, బుద్దార్తి మల్లేశ్, అక్కపాక మహేశ్‌తో పాటు 30మంది చేరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, నాయకులు కాటం నారాయణ, ఎరుకల ప్రవీణ్,, కుదుదుల వెంకన్న, పేరవేన లింగయ్యయాదవ్, పెంటరి రాజు, ఊరగొండ గణేష్, ఆరెల్లి కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బొక్కలవాగును పరిశీలించిని రామగుండం సీపీ

మంథని - ప్రభాతవార్త

భారీవర్షాల మూలంగా గోదావరినదిపైన ఉన్న ఎల్లంపల్లి, పార్వతిబ్యారేజ్ గేట్లు ఎత్తి నీటిని కిందకు విడుదల చేయటంతో పాటు మంథని పట్టణ శివారులోని బొక్కవాగు ప్రవాహం పెరుగుతుండటంతో ప్రజలకు ఏవిధమైన ఇబ ్బందులు ఎదురుకాకుండా పోలీసుశాఖ పరంగా తగిన విధంగా చర్యలు తీసుకోవాలని రామగుండం సీపీ రెమా రాజేశ్వరి సూచించారు. శుక్రవారం మండలంలోని పార్వతి బ్యారేజ్ వద్ద గోదావరి ప్రవాహంతో పాటు ప్రాజెక్టు నుండి నీటిని కిందకు విడుదల చేసే క్రమాన్ని పరిశీలించారు. పంప్‌హౌజ్‌లోకి బారిగా వరదనీరు చేరే అవకాశం ఉండటంతో ఇంజనీరింగ్ అధికారులతో మాట్ల ్లాడి నీటిమట్టం వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మంథని పట్టణ శివారులోని బొక్కలవాగు వంతెనను సందర్శించి వాగు ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా గోదావరినది పరివాహక ప్రాంతాల ప్రజలను, బొక్కలవాగు తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసేవిధంగా పోలీసుశాఖ పక్షాన చర్యలు



తీసుకోవాలన్నారు. గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని తగిన విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సీపీ వెంట పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, మంచిర్యాల డిసిపి సుదీర్ కేకన్, గోదావరిఖని ఏసిపి తుల శ్రీనివాస్‌రావు, మంథని సిఐ సతీష్, ఎస్సై మదుసూదన్‌రావు, రామగిరి ఎస్సై రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పార్వతీ బ్యారేజ్ 60 గేట్లు ఎత్తిన అధికారులు

## - 2.75లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల

మంథని - ప్రభాతవార్త

భారీవర్షాల మూలంగా గోదావరినది ఎగువనుండి వస్తున్న వరదనీటితో కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని పార్వతిబ్యారేజ్ నిండుకుండలా మారటంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో శుక్రవారం బ్యారేజ్ 60గేట్లను ఎత్తి దిగువకు 2.75లక్షల క్యూసెక్కుల నీటిని వదిలారు. దీనితో గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. ఎగువన ఉన్న శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి, కడెం ప్రాజెక్టు నుండి పార్వతి బ్యారేజీలోకి భారీగా వరద నీరు వచ్చిచేరుతుండటంతో అధికారులు కిందకు నీటిని విడుదల చేశారు. భారీవర్షాలు ఇదే రీతిలో గోదావరి ఎగువన ఉంటే బ్యారేజీ నుండి రాత్రి సమయంలో మరో 2.25లో క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. ఒకవేళ 5లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలితే గోదావరి పరివాహక గ్రామాల్లోకి నీరు వచ్చే ప్రమాదం ఉందని

మంథని వార్త

# గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మంథని రూరల్ - ప్రభాతవార్త



గత 16రోజుల నుండి సమ్మె చేస్తున్న గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎంపిడివో కార్యాలయం ముందు సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు బూడిద గణేష్ అధ్యక్షన ప్రతిపక్ష, ప్రజాసంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారి సమ్మెకు తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం వెంటనే దిగివచ్చి చర్చలు జరిపి సమ్మెను పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో సమ్మెను మరింత ఉధృతంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు కాసిపేట ఆశోక్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ ్యక్షుడు ఆజీంఖాన్, ఎంఎస్‌పి మంథని ఇంఛార్జీ మంథని సామ్యెల్ మాదిగ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గుండేటి సుదాకర్‌రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, రైతుసంఘం జిల్లా కార్యదరి ్శ గొరెంకల సురేశ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఆయేషా ఫాతిమా, కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఏ లు ్ల ల సురేశ్, సిఐటియు నాయకులు సింగారపు గట్టయ ్య,ఎడ్లపల్లి రాజయ్య, శ్రీనివాస్‌రెడ్డి,ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బూతు స్థాయి సిబ్బందికి ఎన్నికల నిర్వహనపై శిక్షణ

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

మండల కేంద్రంలోని మాడల్ స్కూల్‌లో శుక్రవారం తహసీల్దార్ కె. కనకయ్య ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహనపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లడుతూ ఓటరు జాబితాలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమాదు చేయాలని,ఓటరు జాబితాలో తప్పులు ఉంటే సవరణ చేయాలని,బిఎల్ఓలు ఇంటింట సర్వేలో అన్ని గుర్తించి తప్పులు లేని ఓటరు జాబితానుతయారు చేయాలని కోరారు.ఈ శిక్షణ కార్యాక్రమంలో మాస్టర్ ట్రైనర్‌గా ఆర్ శ్రీనవాస్,కె.రవింద్రచారి వ్యవహారించారు.కార్యాక్రమంలో నాయబ్ తహసీల్దార్ కె.లక్ష్మన్,గిర్దావర్లు,అనీల,అక్బర్,సిబ్బందిపాల్గోన్నారు

# భాదిత కుటుంబాలను పరామర్శించిన శ్రీదర్ బాబు

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలంలోని రామయ్యపల్లెలో పలు భాదిత కుటుంబాలను శుక్రవారం ఎమ్మెల్యే శ్రీదర్ బాబు పరామర్శించారు.ఈమేరకు లింగన్నపేట మొగిలి కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బావు కత్తెరసాల రాయమల్లు తండ్రి బావు ఓదెలు అనారోగ్యంతో చనిపోగా వారి మృతదేహనికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



అందుచేత అధికారులు ముందస్తుగా ముంపుకు గురై ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతర కృషి చేస్తా

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి మాల సంఘ సభ్యులు టిఆర్ఎస్ పార్టీలో చేరగా మంత్రి వారికి కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. అలాగే అదే మండలంలోని చర్లపల్లి గ్రామంలోని కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన 60 మంది మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. అనంతరం స్థానిక ఎస్‌హెచ్ గార్డెన్‌లో ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉద్యోగుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. చివరగా స్థానిక గోదావరి నదిని సందర్శించారు. వర్షాలు తీవ్రంగా కురుస్తున్నందున గోదావరి నీటిమట్టం పెరుగుతుండగా తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గోదావారి నదిలో స్నానం చేయడానికి వచ్చే భక్తులు జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే పోలీసులు, రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు పరిసర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో అడిషనల్ కలెక్టర్ పర్యటన



**పాలకుర్తి, ప్రభాతవార్త:** జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సిహెచ్.ప్రియాంక మొదటి సారి పాలకుర్తి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె బసంతనగర్, రామారావుపల్లె, గుడిపల్లి గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులను సమీక్షించారు. నర్సరీలను సందర్శించి, మొక్కల ఎదుగుదలను తెలుసుకున్నారు. అన్ని గ్రామాల్లోని రోడ్లను, డ్రైనేజీలను శుభ్రంగా ఉంచుకోవాలని, మంచినీటి బావులను క్లోరినేషన్ చేయాలని అధికారులకు సూచించారు. వర్షాలు పడుతున్నందున మొక్కలను వీలైన చోట్ల నాటాలని అడిషనల్ కలెక్టర్ సిహెచ్.ప్రియాంక అధికారులకు సూచించారు. గ్రామాలను అందంగా ఉంచుకోవాలని, వర్షాకాలంలో ఎలాంటి రోగాలు రాకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఆమె వెంట ప్రత్యేకాధికారి, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, పాలకుర్తి ఎంపిఓ షబ్బీర్ పాషా, పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- రైతులు పొలాల్లో విద్యుత్ మోటర్ల వద్ద జాగ్రత్తగా ఉండాలి**
**- వర్షంలో ప్రయాణం చేయాల్సి వచ్చినపుడు రోడ్లపై నీరు ప్రవహించే చోట జాగ్రత్తగా ఉండాలి**
**- వరద ప్రవహాలు దాటి ఎట్టి పరిస్థితుల్లో వెళ్లవద్దు**
**- కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు**
**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**సిరిసిల్ల బ్యూరో, జూలై 21, ప్రభాతవార్త :** జిల్లాలో నిరంతరం కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలంత అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లవద్దని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఉదయం అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను, మున్సిపల్ కమిషనర్‌లను జిల్లా కలెక్టర్ అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానేరు, మూలవాగు పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జలాశయాలు, చెరువులు, వాగులు, ప్రాజెక్ట్‌ల వద్దకు ఎవరు వెల్లవద్దని తెలిపారు. అలాగే మత్స్యకారులు ఎవరు కూడ చేపట వేటకు పోవద్దని, గ్రామాలలో పాత ఇండ్లు, గుడిశలు, శిథిలావస్థలో ఉన్న నివాసాలలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కూలిపోయే పరిస్థితిలో ఉంటే వెంటనే రెవెన్యూ అధికారులకు సమాచారం అందిస్తే సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రమాదకరంగా వరద నీరు ప్రవహిస్తున్న లో లెవెల్ వంతెనలు ఉన్న వాగుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో ఎక్కడైన రోడ్లపై వరద ఉదృతితో రోడ్లు తెగిపోయినా, ఉదృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండ స్థానిక రెవెన్యూ, పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని కలెక్టర్ పెర్కొన్నారు. బారీ వర్షం, బలమైన గాలుల సమయంలో విద్యుత్ తీగలు, స్థంబాలు, ట్రాన్స్‌పార్లర్లకు దూరంగా ఉండాలని, తడి చేతులతో స్విచ్ బోర్డులు ముట్టుకోవద్దన్నారు. ప్రజలందరు ఈ వర్షకాలంలో జిల్లా యంత్రాంగం సూచనలు, సలహాలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు పాటిస్తూ వరదల పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రమాదాల బారిన పడకుండ ఉండాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. 24 గంటలు పని చేసే కంట్రోల్ రూంను కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం, సమాచారం అందించేందుకు కంట్రోల్ రూం నంబర్ 9398684240ను సంప్రదించాలని తెలిపారు. వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి, జంతు నష్టం వాటిల్లకుండ ఎప్పటికప్పుడు జిల్లా, క్షేత్ర అధికారులు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరిస్థితి మెరుగుపడే వరకు చెరువులు, వాగుల వద్ద చేపలు పట్టడానికి, స్నానాలకు అనుమతించవద్దని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వర్షాలు ముగిసే వరకు స్థానికంగానే అధికారులు అందుబాటులో ఉంటూ వర్ష పరిస్థితిని కని పెట్టుకుని ఉండాలన్నారు. ప్రజలు కాచి వడపోచిన నీటిని తాగాలని తద్వారా సీజనల్ వ్యాదుల బారిన పడకుండ ఉండే అవకాశం ఉంటుందన్నారు.

# పని తీరు ఆధారంగా గ్రేడింగ్

**- జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పర్మినెంట్ కోసం కసరత్తు**
**- అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ఎపిఎస్‌ల పని తీరు పరిశీలన**



**పాలకుర్తి, ప్రభాతవార్త:** జిల్లాలో పని చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్వులను పర్మినెంట్ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కమిటీని నియమించారు. పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన పనుల ఆధారంగా వారికి గ్రేడింగ్ ఇవ్వనున్నారు. మార్కులను కేటాయించనున్నారు. వీటి ఆధారంగా రాష్ట్ర స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేయనున్నారు. పంచాయతీ కార్యర్శులు గ్రామాల్లో రోజూ వారీ కార్యక్రమాలను పూర్తి చేస్తూ గత నాలుగు సంవత్సరాల తమ సర్వీసు కాలాన్ని పూర్తి చేసుకున్నారు. నాలుగేళ్ల సర్వీస్ పూర్తయిన అందరి పర్మినెంట్ చేసేందుకు ప్రభుత్వం జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ మండలాల్లో పర్యటిస్తుంది. మండలాల్లో పర్యటించి గ్రామాల్లో పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శుల పని తీరుకు గ్రేడింగ్ ఇస్తున్నారు. వీరు స్వచ్ఛ భారత్, నర్సరీలు, పల్లె ప్రగతి వనం, శ్మశాన వాటికల నిర్మాణం, సెగ్రిగేషన్‌షెడ్‌ల వంటి అంశాలపై పంచాయతీ కార్యదర్శుల పని తీరు ఆధారంగా మార్కులు ఇవ్వనున్నారు. అంతేగాకుండా గ్రీన్ బడ్జెట్ నిర్వహణలో కూడా పంచాయతీ కార్యదర్శులు పని తీరుపై వారు సమీక్షిస్తూ గ్రేడింగ్ ఇస్తున్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సిహెచ్.ప్రియాంక మండలంలోని బసంతనగర్, గుడిపల్లి, రామారావుపల్లె గ్రామాల్లో పర్యటించి అక్కడ జరిగిన పనులను పర్యవేక్షించారు.

# మణిపూర్ దుర్మార్గానికి ప్రధాని మోడీ బాధ్యత వహించాలి

**- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** సిపిఐ పెద్దపల్లి జిల్లా కౌన్సెల్ సమావేశం జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం కోడం స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడారు. మణిపూర్‌లో కుకి గిరిజన మహిళపై సామూహికంగా అత్యాచారం జరిపి, వారిని నగ్నంగా ఊరేగించి, ముగ్గురు మహిళలను హత్య చేసిన కిరతకం, అనాగరికతకు బిజెపి దేశ ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షాలదే పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. ఇది ఫాసిస్ట్ ఏజెండాలో భాగమే మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలని, కుకి గిరిజన వర్గానికి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను కెసిఆర్ అమలు చేయడంలో విఫలం అయ్యారని, అందుకనే ప్రజా సమస్యలపై పోరు చేయాలని జాతీయ, రాష్ట్ర కమిటీలో భాగంగా ఈ నెల 25న మణిపూర్ ఘటనపై జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేయాలని, 26 నుంచి 30 వరకు సేవ్ ఆర్టీసీ పేరుతో డిపోల ముందు ధర్నాలు చేయాలని, వచ్చే నెల 7వ తేదీన ప్రజాసమస్యలపై కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందంతోపాటు జిల్లా కౌన్సెల్ సభ్యులు రాజరత్నం, ఉదయ్, మానస్ కుమార్, మాటేటి శంకర్, శ్రీనివాస్ రెడ్డి, గట్టయ్య, లెనిన్, సృజన్, అశోక్, లక్ష్మి, నారాయణ తదితరులున్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డిని కలిసిన శ్రావణి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన జి.కిషన్‌రెడ్డిని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్‌తో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్.



# ఎడతెరిపిలేని వర్షాలు నిండిన చెరువులు

**- ఆనందంలో రైతన్నలు**



**చందుర్తి, ప్రభాతవార్త :** గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చందుర్తి మండలంలో చెరువులు కుంటలు నిండిపోయాయి. మండలంలోని ప్రధాన చెరువులైన ఎర్ర చెరువు, పటేల్ చెరువు నిండి మత్తడి దూకడంతో బండపల్లి ఊర చెరువులోకి సమృద్దిగా నీరు వచ్చింది. అలాగే రామన్నపేట, మల్యాల, మూడపల్లి చెరువులు నిండాయి. మల్యాల గ్రామంలోని వెంగళ చెరువు నిండి మత్తడి దూకుతుంది. ఈ వర్షాకాలంలో ఇవే పెద్ద వర్షాలని రైతులు అన్నారు. చెరువులు నిండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో చెరువులోకి నీళ్లు వచ్చి ప్రవాహాలు పడడంతో మత స్యకారులకు భారీగా చేపలు చిక్కాయి. అలాగే చిన్నారులు కూడా చేపల వేటలో నిమగ్నమయ్యారు. వర్షాలకు ఎలాంటి నష్టం జరగకుండా రెవెన్యూ అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు.